మహబూబ్‌నగర్
వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించండి

అధికారులకు కలెక్టర్ సంతోష్ ఆదేశాలు

అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ సంతోష్

గద్వాల ప్రతినిధి, జూన్ 30 ప్రభాతవార్త: జిల్లాలో పెండింగులో ఉన్న ధరణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ సంబంధిత రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శనివారం సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ హైదరాబాద్ నుంచి జిల్లా కలెక్టర్లతో పెండింగ్ ధరణి సమస్యల పరిష్కారం పై వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమీక్షించారు. జూన్ 15 నుండి 28 వరకు పెండింగ్ ధరణి దర ఖాస్తుల పరిష్కారానికి తీసుకున్న చర్యలపై జిల్లాల వారీగా అడిగి తెలుసుకున్నారు. ఎన్ఆర్ఐ పట్టా పాస్ పుస్తకం, కోర్టు కేసు, కోర్టు వివాదంలో ఉన్న పట్టా పాస్ పుస్తకం, డేటా కరెక్షన్, జిపిఏ, ప్రోహిబిటెడ్ ప్రాపర్టీ, నూతన పట్టా పాస్ పుస్తకాల జారీ నాలా, ఖాతా మెర్జింగ్, భూ సంబంధిత ఫిర్యాదులు, నాలా పిపిబి, పెండింగ్ మ్యూటేషన్ , సక్సెషన్, అర్బన్ ల్యాండ్ మొ దలగు అంశాలపై వచ్చిన దరఖాస్తులను పరిష్కరించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారు లను పలు సూచనలు చేశారు. కలెక్టర్ బి.యం. సంతోష్ మాట్లాడుతూ జిల్లాలో ధరణి దరఖాస్తుల పరిష్కారం వారం రోజుల్లో పూర్తి చేసి ఆన్ లైన్‌లో పెండింగు ధరణి దరఖాస్తులను పరిష్కరిస్తామని తెలిపారు. వీడియో కాన్ఫరెన్సు లో జిల్లా అదనపు కలెక్టర్ ముసిని వెంకటేశ్వర్లు, ఆర్డీవో రామచందర్, అన్ని మండలాల తాసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

వచ్చే నెలలో అమల్లోకి కొత్త చట్టాలు

కొత్త చట్టాల ప్రకారం కేసులు నమోదుః ఎస్పీ శ్రీనివాస రావు

కొత్త చట్టాల గూర్చి వివరిస్తున్న ఎస్పీ శ్రీనివాస్ రావు

గద్వాల ప్రతినిధి, జూన్ 29 ప్రభాతవార్త: వచ్చే నెల నుండి అమల్లోకి వచ్చే కొత్త చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసి, క్రమంలో స్టేషన్‌ల ఎస్‌హెచ్ఓ లు స్టేషన్ రైటర్‌లు, సీసీటీఎన్ఎస్ రైటర్స్ కొత్త చట్టాల ఎస్ఓపిని అనుసరించి కేసులు నమోదు చెయ్యడం, ఇన్వెస్టిగేషన్ చేయడం, సాక్ష్యాలను సేకరించి కోర్టులలో చార్జీ షీట్ వేయాలని జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు, పోలీస్ అధికారులను స్టేషన్ రైటర్స్‌ను ఆదేశించారు. జిల్లాలోని ఆయా పోలీస్ స్టేషన్‌ల ఉన్న ఎస్సైలకు, ఆయా పోలీస్ స్టేషన్‌ల పరిధిలో పనిచేస్తున్న రైటర్స్‌కు సీసీటీఎన్ఎస్, రైటర్స్ కు డిఎస్పీ సత్యనారాయణ ఆధ్వర్యంలో నూతన చట్టాల అమల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సేకరించాల్సి సాక్ష్యాలు తదితర అంశాలు గురించి శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు, ముఖ్య అతిథిగా హాజరై ఎస్సై లకు, స్టేషన్ రైటర్స్ కు సీసీటీఎన్ఎస్ రైటర్స్‌కు జులై 1వ తేది కొత్త చట్టాలను అనుసరించి కేసులు నమోదు చేయడం, సాక్ష్యాలను సేకరించడం, కోర్టుల్లో చార్జీ షీట్ వేసే క్రమంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జూలై 1 నుండి కొత్త చట్టాలను అనుసరించి కేసులు నమోదు చేయాలని, కొత్త చట్టాల ఎస్ఓపి నీ అనుసరించి ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్, ఇతర సాక్ష్యాధారాలను పకడ్బందీగా సేకరించి కోర్టులలో చార్జీషీట్ వేయడం ద్వారా నేరస్తులకు శిక్షలు పడే శాతాన్ని పెంచాలని అధికారులకు, రైటర్స్ సూచించారు. పకడ్బందీగా సాక్ష్యాధారాలను సేకరించి, విచారణ చేపట్టి కోర్టులో చార్జీషీట్ సబ్మిట్ చేయడం ద్వారానే నేరస్తులకు శిక్షలు పడే శాతాన్ని పెంచవచ్చు అని ఆ దిశగా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఆయా పోలీస్ స్టేషన్‌ల పరిధిలో సుమన్స్‌ను ప్రాపర్‌గా సర్వ్ చేయాలని ఎన్‌బీ డబ్ల్యూ , వారెంట్స్ సర్వ్ చేయ్యాలని, ఎప్పటికప్పుడు ఆయా కేసులకు సంబంధించిన సీసీ కోర్టు కేలండర్ నంబర్స్ పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గద్వాల్ శాంతినగర్ సీఐలు భీమ్‌కుమార్, రత్నం, ఎస్సై ఇన్స్పెక్టర్ జములప్ప, అన్ని పోలీస్ స్టేషన్‌ల ఎస్సైలు, వివిధ విభాగాల ఎస్సైలు అన్ని పోలీస్ స్టేషన్‌ల రైటర్స్ సీసీటీఎన్ఎస్ రైటర్స్ పాల్గొన్నారు.

మూడు దవాఖానాలకు నోటీసులు

ప్రైవేట్ ఆసుపత్రులను తనిఖీ చేసిన జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి

మహబూబ్‌నగర్ బ్యూరో,జూన్ 29 ప్రభాతవార్త : రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆరోగ్యశాఖ కార్యదర్శి ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. కృష్ణ నేతృత్వంలో శనివారం జిల్లాలోని పలు ప్రైవేట్ ఆసుపత్రులను తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో రిజిస్ట్రేషన్ ఉన్నవి లేనిది, ఆసుపత్రి వారి సేవల ధరల పట్టికను తెలుగులో, ఇంగ్లీషులో ఉంచారా లేదా, అగ్నిమాపక పరికరాలకు సంబంధించిన చర్యలు తీసుకున్నారా లేదా పరిశీలించారు. ధరల పట్టిక లేని మూడు ఆసుపత్రులకు నోటీసులు జారీ చేశారు. జిల్లాలో 416 మంది ఈ క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ కింద రిజిస్ట్రేషన్ చేసుకుని క్లినిక్స్, ఆసుపత్రులు, ల్యాబ్స్, డెంటల్, ఫిజియోథెరపి, స్కానింగ్ సెంటర్‌లను నడుపుతున్నారు. ఈ సెంటర్లలో సేవలు పొందే వ్యక్తులకు వాటి ధరల గురించి స్పష్టంగా అర్థం కావాలని ఇంత ఖర్చు పెట్టి వీరి దగ్గర చూపించే దానికంటే ప్రభుత్వంలో ఉచితంగా ఇవే సేవలు పొందవచ్చని ప్రజలకు అవగాహన కొరకు ఈ ధరల పట్టికలను ఖచ్చితంగా ఏర్పాటు చేయాలని సూచించారు. గత రెండు నెలలుగా నిర్వహించిన తనిఖీల్లో ఇప్పటి వరకు 40 మందికి నోటీసులు ఇవ్వడం జరిగింది. ఇందులో ప్రధానంగా 60 శాతంపైగా సిజేరియన్ సెక్షన్ ద్వారా కాన్పులు చేసిన వారికి, ధరల పట్టికలు లేని వారికి, ఎలాంటి శిక్షణ లేనివారు ఆసుపత్రుల్లో పని చేస్తున్నందుకు ఆర్ఎంపిలు బోర్డుపై డాక్టర్ అని రాసుకున్నందుకు, పడకలు ఉన్నందుకు నోటీసులు పంపించామన్నారు. ఐదు మంది ఆర్ఎంపిల క్లినిక్స్ మూసివేసినట్లు తెలిపారు. తనిఖీలలో డా. భాస్కర్‌నాయక్, ప్రోగ్రాం అధికారి, డా.తిరుపతిరావు డెమో, సుభాష్, చక్రపాణి పాల్గొన్నారు.

కొత్త చైర్మన్‌కి సవాళ్ల స్వాగతం

మొక్కుబడిగా వనపర్తి కౌన్సిల్ సమావేశం.. మాజీ చైర్మన్, వైస్ చైర్మన్ డుమ్మా

మున్సిపల్ సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ పుట్టపాకల మహేష్

వనపర్తి ప్రతినిధి, జూన్ 29 ప్రభాతవార్త : వనపర్తి మున్సిపాలిటీ ఆరు నెలల తర్వాత ఎట్టకేల కు కౌన్సిల్ సాధారణ సమావేశాన్ని శనివారం నిర్వహించారు. సమావేశంలో ప్రజాసమస్యలపై చర్చలు జరపాలని భావించి 33 మంది కౌన్సిలర్లు గాను 20 మాత్రమే హాజరయ్యారు. బోలెడు ఆశలతో సమావేశం జరుగుతుందని భావించిన పుర ప్రజలు జరిగిన కౌన్సిల్ సమావేశం నామమాత్రంగా సాగింది. ప్రధాన ఎజెండా అంశాలను చర్చించకుండానే మూడు గంటల వ్యవధిలో ముగించారు. సమావేశంలో ఆశించిన ప్రశ్నలు ఉత్పన్నం కాలేదని పలువురు కౌన్సిలర్లు గుసగుసలు వినిపించాయి. కొత్త కౌన్సిల్ పాలకవర్గం కొలువుదీరిన మొదటిసారి మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో విపక్షం, ప్రతిపక్షం మధ్య అభివృద్ధి పై పోటాపోటీగా చర్చ సాగుతుందని భావించినా ఉపయోగం లేకున్నది.

కౌన్సిల్ లో చర్చించిన 52 ఎజెండా అంశాలు

మున్సిపాలిటీకి రావలసిన ఆదాయ వనరులో భాగంగా కౌన్సిల్ సభ్యులు పలువురు చైర్మన్ పుట్టపాకల మహేష్ ను, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ దృష్టికి తీసుకొచ్చారు. వారు స్పందిస్తూ మీరు లేవనెత్తిన అంశాలపై దృష్టి సారిస్తామని అన్నారు. బ్రేడ్ లైసెన్సులు, నల్ల బిల్లులు, బై బజార్ వేలం, జంతువదశాల, పశువుల సంత, మటన్, చేపల , చికెన్ వ్యర్థాలపై, ఫ్లెక్సీల ఏర్పాటుపై వచ్చే రుసుము, సులాబ్ కాంపెక్స్ ఏర్పాటు సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయడం కోసం కౌన్సిల్ లో ప్రధాన చర్చగా సాగింది. ఇలానే సాదాసీదా సాధారణ కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహిస్తే అభివృద్ధి కోసం పాటుపడేది ఎవరిని విమర్శలు వెలుగుతున్నాయి. కొన్ని రోజుల క్రితం నుంచి టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ వరప్రసాద్ నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నందుకు మున్సిపల్ కౌన్సిల్ తీర్మానంతో ఆయనను సరెండర్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. వచ్చే సమావేశంలోనైనా మొక్కుబడిగా కాకుండా సమావేశంలో ఇస్తారన్న దానిపై వేచి చూడాలి. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, డిఈ పద్మావతి, ఏఈ సాయికిరణ్, ఉమామహేశ్వర్ రెడ్డి పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ విజయేంద్ర బోయి, చిత్రంలో ఎస్పీ జానకి

మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా రూపొందించాలి

- మాదక ద్రవ్యాల నియంత్రణకు అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలిః కలెక్టర్ బి. విజయేందిర బోయి
- పోలీస్ స్టేషన్ల వారీగా అవగాహన కల్పిస్తాం : ఎస్పీ జానకి ధరావత్

మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్ 29 ప్రభాతవార్త : మహబూబ్‌నగర్ జిల్లాను మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా రూపొందించాలని, మాదక ద్రవ్యాల నియంత్రణ, నిర్మూలనకు అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి.విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా ఎస్పి డి జానకి, ఎక్సైజ్, వైద్య ఆరోగ్య శాఖ, మహిళా, శిశు సంక్షేమశాఖ, విద్యాశాఖ అధికారులతో జిల్లా మాదక ద్రవ్యాల నియంత్రణపై కలెక్టర్ సమీక్షించి ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో మాదక ద్రవ్యాల సరఫరా, వినియోగంపై పోలీస్‌శాఖ, ఎక్సైజ్‌శాఖ గట్టి నిఘా ఉంచాలని అన్నారు. మాదక ద్రవ్యాలు వినియోగించకుండా కళాశాలలు, విద్యా సంస్థల్లో, మెడికల్ కాలేజీల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీస్, వైద్య ఆరోగ్యశాఖ, ఎక్సైజ్‌శాఖ, మహిళా, శిశు సంక్షేమశాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఇందుకు గాను ఆయా శాఖల అధికారులు ఒక టీమ్‌లాగా ఏర్పడి పని చేయాలని ఆదేశించారు. మాదక ద్రవ్యాలకు అలవాటు పడడం వలన విద్యార్థుల కెరీర్, భవిష్యత్ కోల్పోతారని అవగాహన కలిగించాలని, ఎక్కడైనా మాదక ద్రవ్యాల సరఫరా, వినియోగం ఉంటే పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు. కళాశాల, పాఠశాలల్లో మాదక ద్రవ్యాల నియంత్రణపై కమిటీలు ఏర్పాటు చేసి అవగాహనకు కార్యాచరణ రూపొందించాలని మహిళా, శిశు సంక్షేమశాఖ, విద్యాశాఖ అధికారులను ఆమె ఆదేశించారు. గంజాయి సాగు చేస్తే వ్యవసాయ, అటవీ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎస్పీ జానకి మాట్లాడుతూ జిల్లాలో మాదక ద్రవ్యాల నిర్మూలనకు పోలీస్‌శాఖ చర్యలు తీసుకుంటామన్నారు. స్టేషన్ వారిగా మాదక ద్రవ్యాల నియంత్రణ, నిర్మూలనపై అవగాహన కలిగిస్తామని తెలిపారు. రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాలను హాట్‌స్పాట్‌లుగా గుర్తించి నిఘా ఉంచినట్లు తెలిపారు. సమావేశంలో ఎస్పీ, డీఎస్పి, వి. రమణారెడ్డి, డీఎంహెచ్‌వో కృష్ణ, ఎక్సైజ్ జిల్లా సూపరింటెండెంట్ విజయభాస్కర్, మహిళా శిశు సంక్షేమశాఖ అధికారిణి జరీనా, ఏఎస్పీ అవినాష్ పాల్గొన్నారు.

డికె అరుణ ఇంటి ముట్టడి ఉద్ధృతం

- నీట్ పరీక్ష రద్దు చేయాలని ఇంటి వద్ద నినాదాలు
- విద్యార్థి సంఘాల నాయకులను అరెస్టు చేసిన పోలీసులు

4

చెట్టును ఢీకొట్టిన స్కూల్ బస్సు

- మద్యం మత్తులో డ్రైవర్
- అనూస్ ప్రైవేటు పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యం

అవిశ్వాసం వైపు అడుగులు

- జడ్చర్ల మున్సిపాలిటీలో ముసలం
- కార్యాలయం ఎదుట నల్లబ్యాడ్జీలతో నిరసన
- చైర్ పర్సన్ దోరేపల్లి లక్ష్మిపై అవిశ్వాస తీర్మానానికి కలెక్టర్‌కు ఫిర్యాదు

మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్ 29, ప్రభాతవార్త: జడ్చర్ల మున్సిపాలిటీ సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహించారు. సమావేశం ప్రారంభంలోనే మున్సిపల్ చైర్‌పర్సన్ దోరెపల్లి లక్ష్మీరవీందర్ నిధులను దుర్వినియోగం చేశారంటూ పనులను చేయకుండానే చేసినట్లు చూపించి నిధులను దారి మళ్లించారంటూ కౌన్సిల్ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా గత కొంత కాలంగా చైర్‌పర్సన్ భర్త అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారంటూ పెద్ద ఎత్తు వివాదం చెలరేగగా, పందులను తరలించిన అంశంలో మున్సిపాలిటీకి చేరాల్సిన కోట్ల రూపాయలను బొక్కేశారంటూ ఆరోపణలు వచ్చాయి. ఈక్రమంలో శనివారం కౌన్సిల్ సమావేశం బహిష్కరించి వైస్ చైర్‌పర్సన్‌తో సహా కౌన్సిలర్లు నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. పట్టణ ప్రజలు ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోకుండా జడ్చర్ల పట్టణానికి నీటి సరఫరాకు సంబంధించి రూ.45లక్షల నిధులు వినియోగించినట్లు చూపించారని పేర్కొన్నారు. చేయని పనులకు సైతం లక్షల రూపాయలు వెచ్చించినట్లు చైర్‌పర్సన్ లెక్కలు చూపుతున్నారని తెలిపారు. అందుకు మున్సిపల్ కమిషనర్ రాజయ్య సైతం వత్తాసు పలుకుతున్నారని ఇది సరైన విధానం కాదని ఈమేరకు కౌన్సిలర్లు అవిశ్వాసానికి సిద్ధమయ్యారు. ఎజెండాకు పత్రాలను చింపేసి నిరసన తెలిపి అనంతరం కలెక్టర్ కార్యాలయానికి చేరుకొని కలెక్టర్ విషయం తెలిపారు, అవిశ్వాసానికి అనుమతి ఇవ్వాలంటూ కలెక్టర్ విజయేంద్ర బోయికి వినతిపత్రం అందజేశారు.

కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న కౌన్సిలర్లు

మగువల ఆర్థికాభివృద్ధే ధ్యేయం

ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

అచ్చంపేట, జూన్ 29 ప్రభాతవార్త: మగువల ఆర్థికాభివృద్ధికి అహర్నిశలు సహకరిస్తామని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పేర్కొన్నారు. శనివారం బల్మూర్ మండలం కొండనాగుల గ్రామంలో మాతృభూమి స్వయం శిక్షణ కేంద్రంలో గత మూడు నెలలుగా ఎంబ్రాయిడరీలో శిక్షణ పొందిన మహిళలకు ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సర్టిఫికెట్స్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాతృభూమి సంస్థ ఆధ్వర్యంలో జరిగే సేవా కార్యక్రమాలు ఆదర్శనీయంగా ఉన్నాయని, కొండనాగుల గ్రామంలో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశ్యంతో స్వయం ఉపాధి కల్పన కోసం ఎంబ్రాయిడరీ శిక్షణ ఇచ్చి అభివృద్ధి చేయడం అభినందనీయమని, అవకాశాలను మహిళలందరు ఉపయోగించుకొని ముందుకు సాగాలని ఆయన సూచించారు. మాతృభూమి సంస్థ నియోజకవర్గంలో నిర్వహించడానికి ముందుకొస్తే ప్రభుత్వ పరంగా సహకరిస్తామని, స్వయం ఉపాధి శిక్షణ కేంద్రం నిర్మాణం కోసం పూర్తి స్థాయిలో సహకరిస్తామన్నారు. మాతృభూమి మండల ఫౌండర్ మంజుల రమకాంత్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీబీఎం ట్రస్ట్ చైర్మన్, అమ్రాబాద్ జెడ్పీటీసీ డాక్టర్ అనురాధ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడు సమాజం అన్ని రంగాల్లో ముందుంటుందని, రాబోవు రోజుల్లో టైలరింగ్ శిక్షణ కోసం మాతృభూమి సంస్థకు 10 కుట్టు మిషన్లు అందిస్తామని ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ అరుణ నర్సింహ్మారావు, ప్రధానోపాధ్యాయులు విష్ణుమూర్తి, పుట్ట శ్రీనివాస్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు మల్‌రెడ్డి వెంకట్‌రెడ్డి, నాయకులు శ్రీపతిరావు, మాసన్న, రాంప్రసాద్, అశోక్, శంకర్‌గౌడ్, మల్లయ్య, మహమూద్, మాతృభూమి ఫౌండర్ మంజుల, అధ్యక్షులు రమాకాంత్, సిబ్బంది చెన్నకేశవులు, పార్వతమ్మ, చంద్రకళ, నస్రీన్ ఉన్నారు.

జూరాల కుడి ప్రధాన కాలువలో పూడికి మరమ్మతు పనులు ప్రారంభించిన అధికారులు

కుడి కాలువకు మరమ్మతు

వార్త కథనానికి స్పందన

వార్త ఎఫెక్ట్

గద్వాల ప్రతినిధి, జూన్ 29 ప్రభాతవార్త : జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలం రేవులపల్లి గ్రామంలోని జూరాల ప్రాజెక్టు సోమనాద్రి కుడి ప్రధాన కాలువ పూడికతీత పనులతో మర మ్మత్తు పనులను అధికారులు శనివారం ప్రారంభించారు. శనివారం వార్త తెలుగు దినపత్రికలో 'జూరాల ప్రాజెక్టు సోమనాద్రి కుడి ప్రధాన కాలువ ధ్వంసం' అనే శీర్షికన వార్త న ప్రచురించడం జరిగింది. వార్తకు ప్రాజెక్ట్ ఉన్నతాధికారులు స్పందించి మరమ్మతు పూడిక తీత పనులు ప్రారంభించారు. కానీ సంబంధిత శాఖ అధికారులు మాత్రం అక్కడ లేరని రైతులు ఆరోపిస్తున్నారు. ప్రాజెక్టుకు వర్షం నీరు వచ్చి చేరడంతో కాలువ గేట్లు ఎత్తనున్నారు. ఈ నేపథ్యంలో శనివారం ఇరిగేషన్ అధికారులు మరమ్మతుల పనులు చేపట్టారు. గేట్ల దగ్గర కోతకు గురి కావడంతో వాటిని బాగు చేసి పనిలో పడ్డారు. ఇదిలా ఉండగా గతంలో చేసుగొని పల్లి నుండి ఎగువ దిగువ భాగంలో సుమారు 20 లక్షల రూపాయల విలువ చేసే పూడిక తీత పనులు తూతూ మంత్రంగా చేసి బిల్లులు కాజేసినట్లు సమాచారం. అధికారులు, కాంట్రాక్టర్‌లు కలిసి పూడిక తీత, మరమ్మతు పనుల పేరిట లక్షల రూపాయల అవినీతి, అక్రమాలు జరిగినట్లు రైతులు ఆరోపిస్తున్నారు. కుడి ప్రధాన కాలువ పూడికి తీత మరమ్మతు పనులలలో జరిగిన అవినీతి అక్రమాల పై విచారణ జరిపించాలని రైతులు కోరుతున్నారు.

సాయిచంద్‌కు ఘన నివాళి

సాయిచంద్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

మహబూబ్‌నగర్ బ్యూరో,జూన్29, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దివంగత సాయిచంద్‌కు ఉమ్మడి జిల్లా నేతలు ఘన నివాళి అర్పించారు. హైదరాబాద్‌లోని సాగర్ రింగ్ రోడ్డులోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో శనివారంనిర్వహించిన సాయిచంద్ ప్రథమ వర్ధంతి సందర్భంగా నాయకులు నివాళులర్పించారు. మహబూబ్‌నగర్ జెడ్పీ వైస్ చైర్మన్ కోడ్గల్ యాదయ్య, స్వాతి సిల్క్ సెంటర్ రాంరెడ్డి, మిడ్జిల్ జెడ్పీటీసీ శశిరేఖబాలు,ముడా మాజీడైరెక్టర్ ఇంతియాజ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నాగిరెడ్డి, సోషల్ మీడియా జడ్చర్ల కన్వీనర్ విజయ్‌కుమార్, రమేశ్, మక్తల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పి నరసింహ పాల్గొని సాయిచంద్ చిత్రపటానికి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సాయిచంద్ సతీమణి రజినీకి మనోధైర్యం చెప్పారు.

వెల్దండ, జూన్ 29 ప్రభాతవార్త: రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ వేద సాయిచంద్ ప్రథమ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మాజీ ఎంపీపీ పుట్ట రాంరెడ్డి ఆధ్వర్యంలో సాయిచంద్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనగళం ద్వారా తెలంగాణఉద్యమం ద్వారా ప్రజలను చైతన్య పరిచి తెలంగాణ సాధించడంలో కీలక పాత్ర పోషించారన్నారు. సాయి చంద్‌ను కోల్పోవడం బీఆర్ఎస్ పార్టికి తీరని లోటు అన్నారు. కార్యక్రమంలో సింగిల్‌విండో డైరెక్టర్‌శేఖర్ ముదిరాజ్, పార్టీ నాయకులు చల్లా మధుసూదన్‌రెడ్డి, గుత్తి వెంకటయ్య, నిరంజన్, నర్సింహ్మ ముదిరాజ్, ప్రభాకర్, శ్రీను, ప్రతాప్, ప్రవీణ్, శేఖర్, కొండలుయాదవ్ తదితరులు ఉన్నారు.

కొత్తకోట జూన్29 ప్రభాతవార్త: రంగారెడ్డి జిల్లా హస్తినపురం లోని జిఎన్ ఆర్ కన్వెన్షన్ హాల్ ప్రజా గాయకుడు సాయిచంద్ మొదటి వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ఉమ్మడి జిల్లా బిఆర్ఎస్ అధికార ప్రతి నిధి గాడిల ప్రశాంత్, బాలరాజు యాదవ్, సృజన్, నెహ్రూ, కిరణ్, శాంతి రాజ్‌లు హాజరయ్యారు. ముందుగా అయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు.ఈ సందర్భంగా గాడిల ప్రశాంత్ మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమ గాయకుడు, కవి, తెలంగాణ మలిదశ ఉద్య మంలో తన ఆట పాటలతో ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తినినింపిన ఉద్యమ గాయకుడు,రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత రాష్ట్రంలో సాధించిన ప్రగతిని, ప్రభుత్వం అమలు సంక్షేమ పథకాలను తన పాటలతో చాటిచెప్పిన పాలమూరు మట్టి పరిమళం, తెలంగాణ గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ స్వర్గీయ వేద సాయిచంద్ అని అన్నారు. అయన సేవలు మరవలేనివని కొనియాడారు.

గౌరవ డాక్టరేట్ అందుకున్న కొత్త చిన్నజంగిరెడ్డి

గౌరవ డాక్టరేట్ అందుకున్న కొత్త చిన్నజంగిరెడ్డి. పోలిశెట్టిపల్లి వాసి ఆకారపు పరమేశ్వర్

ఉప్పునుంతల,జూన్ 29 ప్రభాతవార్త: మండల కేంద్రమైన ఉప్పునుంతల కొత్త యశోద ఫంక్షన్ హాల్ ప్రొ॥ కొత్త చిన్నజంగిరెడ్డికి గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. శనివారం తమిళనాడు రాష్ట్రంలోని హోసూర్‌లోని ఏషియన్ ఇంటర్నేషనల్ కల్చరల్ రీజెర్చ్ యూనివర్సిటీ వారు అందించిన గౌరవ డాక్టరేట్‌ను అందుకోవడంతో నియోజకవర్గ,మండల ప్రజలు ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఆయనతో పాటు బల్మూర మండలం పోలిశెట్టిపల్లి గ్రామానికి చెందిన ఆకారపు పరమేశ్వర్ అవార్డు అందుకున్నారు. గ్రామంలో ఏ కార్యక్రమం జరిగిన ముందుండి సేవాభావాలు చేపట్టడంతో పాటు నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం, సామాజిక సేవా కార్యక్రమం చేపట్టారు. ఏప్రిల్ నెలలో హైదరాబాద్‌లోని కింగ్ కోఠిలో అంతర్జాతీయ నృత్య దినోత్సవం భారతీయశాస్త్రీయ నాట్య నీరాజనం వారు నిర్వహించిన 2024 కార్యక్రమంలో ఆదర్శ కళా నిలయం వారిచే రాష్ట్రస్థాయి స్వర్ణనంది జాతీయ పురస్కారాన్ని అందుకున్నారు. ప్రస్తుతం తమిళనాడు రాష్ట్రంలోని హోసూర్ జరిగిన అవార్డుల ప్రధానంలో నల్లమల వాసులకు దక్కడం ఈ ప్రాంత ప్రజలు ప్రత్యేకంగా వారిని అభినందించారు.

రైతుల మేలు కోసమే సహకార సంఘాలు

● డిసిఓఎం రఘునాథరావు

తెల్కపల్లి,జూన్ 29 ప్రభాతవార్త : రైతుల అభివృద్ధి మేలు కోసమే ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు నిరంతరం పని చేస్తున్నాయని డిసిఓ రఘునాథరావు అన్నారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సహకార సంఘం డివ్యూటి రిజిస్టర్, జిల్లా సహకార సంఘం అధికారి సూచనలపై మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘం (సింగిల్ విండో కార్యాలయ ప్రాంగణంలో) సింగల్ విండో అధ్యక్షులు ధ్యాసాని భాస్క ర్‌రెడ్డి అధ్యక్షతన రైతుభరోసా పథకము రైతు భాగస్వామ్యంపై, రైతుల సూచనలు, సలహాలు తీసుకునేందుకు ప్రత్యేక మహాజన సభ సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ సహకార సంఘాలు అందిస్తున్న సేవలను రైతులు వినియోగించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా రైతుల నుంచి సూచనలు, సలహాలు తీసుకోగా సేద్యం చేసే రైతులకు మాత్రమే రైతు భరోసా ఇవ్వాలని, ప్రభుత్వం పది ఎకరాల వరకు రైతు భరోసా కల్పించాలని సమావేశంలో రైతులు తెలిపినట్లు వారు తెలిపారు. రైతులు ఇచ్చిన సూచనలను ప్రభుత్వం, ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు వారు తెలిపారు.కార్యక్రమంలో సహకార సంఘం అసిస్టెంట్ రిజిస్టర్లు మధురావు, కె. ఇందిరమ్మ, ఎంఏఓ సందీప్‌కుమార్, సీఈఓ ధర్మవీర్, సింగిల్‌విండో వైస్ ఛైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్యలు, సహకార సంఘ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

శంకరమ్మ సేవాదళం ట్రస్ట్ ఆర్థిక సాయం

ఇటిక్యాల జూన్ 29 ప్రభాతవార్త: మండల పరిధిలోని కొండేరు గ్రామానికి చెందిన తెలుగు చంద్రన్న అనారోగ్యంతో మృతి చెందారు . ఈనేపథ్యంలో పోతురాజు శంకరమ్మ సేవాదళం ట్రస్ట్ చైర్మన్ .పోతురాజు సోమనాద్రి సూచన మేరకు సేవాదళం సభ్యులు వెళ్లి భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు అనంతరం ఆ కుటుంబానికి 5 వేల రూపాయల ఆర్థిక సహాయం బాధిత కుటుంబానికి అందజేశారు ఈ కార్యక్రమంలో సేవా దళం ట్రస్ట్ సభ్యులు ,పోతురాజు భాస్కర్ ,పోతురాజు పెద్ద సవరన్న కె.బీమపల్లి,హనుమంతు , బీసన్న, టి.రామకృష్ణ పాల్గొన్నారు.

మంత్రి సహకారంతో మండల అభివృద్ధి

● మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ కమలేశ్వరరావు

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ

వీపనగండ్ల జూన్29 ప్రభాతవార్త: వీపనగండ్ల మండలం కేంద్రంలో పెండింగ్ లో ఉన్న సమస్యల పరిష్కారానికి మంత్రి సహకారం అవసరమని ఆయన వాటిని పూర్తిచేసే బాధ్యత ఉన్నదని మండల సర్వసభ్య సమావేశం సందర్భంగా ఎంపీపీ కమలేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి జడ్పిటిసి మాధురి కిరణ్ కుమార్ గౌడ్ హాజరు కావడం జరిగింది. ఈ సమావేశం వ్యవసాయ శాఖ పై చర్చ ప్రారంభమై వివిధ శాఖల పని విధానాల పైన చర్చ జరిగింది. వర్షాకాలం సమీపిస్తున్న సందర్భంగా రైతులకు విత్తనాలు ఫర్టిలైజర్ అందుబాటులో ఉంచడం జరిగిందని జీలుగ విత్తనాలు కూడా పంపిణీ చేయడం జరిగిందని వ్యవసాయ అధికారి డాకేశ్వర్ గౌడ్ తెలిపారు. ప్రభుత్వం నుండి ఏవైనా సబ్సిడీ పరికరాలు వస్తున్నాయా అని ఎంపీపీ కమలేశ్వర్‌రావు అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ అలాంటి ఇప్పటివరకు ప్రభుత్వం నుండి ఎలాంటి విధంగా సప్లై లేవని ఆయన తెలిపారు. అదేవిధంగా అంగన్వాడీ సూపర్వైజర్ నారాయణమ్మ మాట్లాడుతూ మండలంలో 14 గ్రామపంచాయతీలో ఉన్న అంగన్వాడీ సెంటర్లో ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని ప్రతినెలా సప్లై చేయడం జరుగుతుందని పిల్లలకు బరువులు తూకాలు చేయడం జరుగుతుందని ఎవరైనా అనారోగ్యంతో ఉన్న వారిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వారిని అభివృద్ధి చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. గోవర్ధనగిరిలో రెండు అంగన్వాడీ సెంటర్లు ఉపాధ్యాయులు లేరని సంగినేనిపల్లిలో ఆయాలు లేరని ఆమె ఈ సందర్భంగా ఖాళీలు ఉన్నట్లు తెలిపారు. అదేవిధంగా పని దినాలలో పని చేస్తున్నారని కూలీలకు సకాలంలో డబ్బులు అందించే విధంగా కృషి చేయడం జరుగుతుందని ఈజీఎస్ ఏపిఎం శేఖర్‌గౌడ్ తెలిపారు.అదేవిధంగా పశువుల చెట్లు కంపౌండ్స్ నిర్మించుకునేటందు కోసం రైతులు కంపౌండ్‌లను ఉపయోగించుకోవాలని ఆయన కోరారు.ఇదు ఎకరాల లోపు ఉన్న కుటుంబ సభ్యులకు మామిడి తోటలు గాని మునగ తోటలు కానీ ఏర్పాటు చేసుకునే రైతులకు మంచి అవకాశం ఉన్నదని ఆయన తెలిపారు. ఆర్టీసీ రీజనల్ నుండి జెవి స్వామి మాట్లాడుతూ వనపర్తి కోల్లాపూర్ డిపో నుండి బస్సులు వచ్చే సమయాలను తెలియజేయడం జరిగింది.అదనంగా బస్సులు కావాలని సర్వసభ సమావేశం తీర్మానం చేయడం జరిగింది. పెబ్బేరు నుండి గోవర్ధనగిరి రూట్లో వీపనగండ్ల కొండూరు కొల్లాపూర్ ఒక బస్సు కొర్లకుంట మీదుగా కొల్లాపూర్ వనపర్తికి ఒక బస్సును గతంలో ఉన్న బస్సులను పునరుద్ధరించాలని వనపర్తి నుండి అవి రావాల్సిన అవసరం ఉందని సర్వసభ్య సమావేశం తీర్మానం చేసింది గతంలో వీపన గండ్లకు వనపర్తి నుండి నాలుగు గంటలకు సాయంకాలం ఉదయం 6 గంటలకు బయలుదేరుతున్న బస్సులను పునరుద్ధరించాలని సభ్యులు కోరారు. విద్యుత్తు వివిధ శాఖలపై సమీక్ష సమావేశం జరిగింది. అనంతరం ఎంపీటీసీలు మాట్లాడారు అనంతరం ముగింపు సమావేశంలో ఎంపీపీ కమలేశ్వర రావు మాట్లాడుతూ గురుకుల పాఠవాల ఇక్కడి నుండి కొత్తకోట కు తరలించడం వలన దాన్ని తీసుకువచ్చి మండల కేంద్రంలో ఏర్పాటు చేయాలన్న కృషి ఫలించలేదని అదేవిధంగా సిఐ కార్యాలయం కోర్టు మండల కార్యాలయానికి పునాదులు వేసి ఆ పని పూర్తి కాకపోవడం మొదలగు వివిధ రకాల పనులు పెండింగ్లో ఉండడం జరిగిందని పూర్తి చేయడానికి రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణరావు మన తాలుకా వాడు కావడం వల్ల మనకు వీపన గండ్ల మండలంలో ఉన్న పెండింగ్ పనులు పూర్తిచేయడం కోసం ఆయన సారథ్యంలో అవి పూర్తి కావడం జరుగుతాయని ఆయన ఆకాంక్షించారు. భవిష్యత్తులో మండలంలో జరుగు అభివృద్ధి పనులకు తన సహకారం ఉంటుందని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సమావేశంలో తూముకుంట ఎంపీటీసీ పొగాకు రాముడు ,వల్లభాపురం ఎంపీటీసీ గోవర్ధనగిరి, ఎంపీటీసీ పార్వతమ్మ,కో ఆప్షన్ నెంబర్ మౌలానాబి,వీపనగండ్ల ఎంపీటీసీ గుండ్ల భాస్కర్ రెడ్డి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

హాజరైన సభ్యులు

రైతు రుణమాఫీ చేయడమే ప్రభుత్వ లక్ష్యం

● అచ్చంపేట ఎమ్మెల్యే డా.చిక్కుడు వంశీకృష్ణ

మాట్లాడుతున్న అచ్చంపేట ఎమ్మెల్యే డా.చిక్కుడు వంశీకృష్ణ

ఉప్పునుంతల,జూన్ 29 ప్రభాతవార్త: ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని, రైతు పక్షపాతి కాంగ్రెస్ పార్టీ అని రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేసే ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందని అచ్చంపేట ఎమ్మెల్యే డా.చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. శనివారం స్థానిక ప్రాథమిక వ్యవసాయ పరపత సంఘం కార్యాలయ ఆవరణలో రైతు భరోసాపై డిసిసిబి డైరెక్టర్, సింగిల్ విండో చైర్మన్ సత్తు భూపాల్‌రావు అధ్యక్షతన నిర్వహించిన అత్యవసర సర్వసభ్య సమావేశం (మహాజనసభ) కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు సంతోషంగా ఉంటేనే దేశం బాగుంటుందని గత ప్రభుత్వ హయాంలో రైతుబంధు పేరిట కోట్లలో దుర్వినియోగం జరిగిందని బ్రిటిష్ కాలంలో నిర్మించిన మహబూబ్‌నగర్ కలెక్టర్ కార్యాలయానికి రైతుబంధు రావడం జరిగిందంటే ఎంత దుర్వినియోగం అయిందో అర్థమవుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నల్లమల ప్రాంతవాసి ఎనుముల రేవంత్‌రెడ్డి రైతు భరోసా నామకరణం చేసేందుకు రైతుల అభిప్రాయాలు సేకరించాలని అత్యవసరంగా సింగిల్‌విండో ద్వారా రైతుల అభిప్రాయం వస్తుందని ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు.దాదాపుగా ఐదునుంచి పది ఎకరాల వరకు రైతుబంధు అందిస్తే సరిపోతుందని రైతులు వారి అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. రైతుబంధు పేరిట గత ప్రభుత్వంలో ఎనిమిది లక్షల కోట్ల అప్పుచేసి పెట్టిందని ఆరోపించారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఆదర్శంగా ఉప్పునుంతల సహకార సంఘం పని చేస్తుందని,సంఘ అభివృద్ధి కోసం కృషి చేసిన ప్రస్తుతం ఉన్న సింగిల్ విండో చైర్మన్ సత్తు భూపాల్‌రావు, గతంలో పని చేసిన మాజీ సింగిల్‌విండో చైర్మన్, ప్రస్తుతం సింగిల్‌విండో డైరెక్టర్ మడ్డు నరెందర్‌రెడ్డిని ఎమ్మెల్యే ప్రత్యేకంగాఅభినందించారు.అదేవిధంగా ఉమ్మడి పాలమూరు జిల్లాలో అత్యధికంగా 30 కోట్ల వరకు రుణమాఫీ 3827 మంది రైతులు లబ్ధిపొందడం సంతోషకరమైన విషయమని ఎమ్మెల్యే అభినందించారు. దీర్ఘకాలిక రుణాలు అందించేందుకు మంత్రిసహకారం తీసుకోవాలని డిసిసిబి డైరెక్టర్, సింగిల్ విండో చైర్మన్ సత్తు భూపాల్‌రావు ఎమ్మెల్యేకు ఏకరువు పెట్టుకోగా స్పందించిన ఎమ్మెల్యే త్వరలోనే సింగిల్‌విండో చైర్మన్ సత్తు భూపాల్‌రావు ఆధ్వర్యంలో పాలక మండలితో మంత్రిని కలిసి రైతులకు దీర్ఘకాలిక రుణాలందించే విధంగా కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం రైతుల అభిప్రాయాన్ని సేకరించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీ కృష్ణతో పాటు జిల్లావ్యవసాయ అధికారి చంద్రశేఖర్, డిసిసిబి డైరెక్టర్ సింగిల్ విండో చైర్మన్ సత్తు భూపాల్‌రావు, జడ్పీటిసి అనంత ప్రతాపరెడ్డి, ఎంపిడిఓ బాలచందర్, సృజన, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఆర్గానిక్ మండల అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, మండల వ్యవసాయ అధికారిణి గద్వాల సునిత, ఎస్సై లెనిన్, సంఘ సీఈఓ కొత్త రవిందర్‌రావు, మర్రిపల్లి ఎంపిటిసి మల్లయ్య,ఓబిసి తాలూకా అధ్యక్షుడు గిరివర్ధన్‌గౌడ్, సంఘం పాలక మండలి సభ్యులు, సింగిల్ విండో కార్యాలయ సిబ్బంది, మండల విస్తీర్ణ అధికారులు, వివిధగ్రామాల నుంచి వచ్చిన రైతులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

మోడీ పాలనతోనే దేశం సుభిక్షితం

● బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్‌రెడ్డి

మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్‌రెడ్డి

అమరచింత జూన్29 ప్రభాతవార్త: దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలనతోనే దేశం సుభిక్షంగా ఉంటుందని ప్రజలు మూడవసారి ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీకి అవకాశం కల్పించారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి అన్నారు. శనివారం అమరచింతలో బిజెపి నాయకులు మంత్రి శ్రీనివాస్ నివాస గృహంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను బిజెపి కార్యకర్తలు నాయకులు ప్రతి పల్లెకు ప్రతి ఇంటికి చేరే విధంగా కృషి చేయాలని ఆయన వారిని కోరారు. అలాగే పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి అభ్యర్థి డీకే అరుణమ్మ గెలుపు కోసం బిజెపి నాయకులు, కార్యకర్తలు అహర్నిశలు కష్టపడి విజయం కోసం కృషి చేసిన వారికి ధన్యవాదాలు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలకు సిద్ధం కావాలని ఆయన కార్యకర్తలను కోరారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి డీకే అరుణమ్మ అమర చింత సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చిందని బిజెపి నాయకులు మండలంలో ఉన్న సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తామని ఆయన తెలిపారు. బిజెపి నాయకులను, కార్యకర్తలను అధికార పార్టీనాయకులు బెదిరింపులకు పాల్పడితే బిజెపి పార్టీ చూస్తూ ఊరుకోదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపిఎం రాష్ట్ర అధికార ప్రతినిధి, మెరువ రాజు, భాస్కర్, అశోక్ కుమార్, కురువ హరీష్, మల్లారెడ్డి, నరాల నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

శనైశ్చరస్వామికి ప్రత్యేక అభిషేక పూజలు

బిజినపల్లి, జూన్ 29 ప్రభాతవార్త: వడ్డెమాన్ గ్రామంలో జేష్టమాసం అష్టమి శనివారం నాడు శ్రీ సార్థాసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి ప్రత్యేకంగా తిల అభిషేకాలు పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు డా.గవ్వ మఠం విశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ ఈ జేష్టమాసంలో శనివారం అష్టమి నవమి తిథులు ఉండడంతో భక్తులు భక్తి శ్రద్ధలతో స్వామివారిని దర్శించుకోవాలన్నారు. ఈ మాసంలో శనేశ్వరస్వామికి, పరమ శివునికి పూజలు చేయడం విశేష పుణ్య ఫలితం ఇస్తుందని వివరించారు. భక్తుల శనిగ్రహ జన్మనిత్యా గోచార రిత్యా ఉన్న గ్రహదోష పరిహారానికి, శాంతి కొరకు శనేశ్వర స్వామిని నువ్వులనూనె, జిల్లెడుపూలు, జమ్మి, జిల్లెడు ఆకులతో స్వామి వారిని పూజించాలని తెలిపారు. అనంతరం బ్రహ్మసూత్రం గల పరమశివునికి భక్తులచే రుద్రాభిషేక పూజలు,అర్చనలు ప్రత్యేకంగా నిర్వహించినట్లు ఆయన తెలిపారు. గణపతి, నందీశ్వరస్వామి వారికి ప్రత్యే పూజలు చేశారు. అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వి.గోపాలరావు, ఆలయ కమిటి సభ్యులు వీరశేఖర్, ప్రభాకర్, పుల్లయ్య, ఆలయ అర్చకులు గవ్వమఠం శాంతికుమార్, ఉమామహేశ్వర్, జయంత్, ప్రణవనాథ్, విశ్వారాధ్య సిబ్బంది గోపాల్‌రెడ్డి భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

శనైశ్చరస్వామికి తిల, తైలాభిషేక పూజలు చేస్తున్న భక్తులు

ఐదు ఎకరాల రైతులకే రైతు భరోసా

సింగిల్ విండో ఆధ్వర్యంలో రైతు అభిప్రాయ సేకరణ

కొత్తకోట జూన్29 ప్రభాత వార్త : రైతులకు ఎన్ని ఎకరాలు ఉన్న అయిదు ఎకరాల వరకే రైతు భరోసా పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వం అడుగులు వేస్తుందని జిల్లా వ్యవసాయ అధికారి సుధాకర్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. శనివారం కొత్తకోట ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో రైతు భరోసా అమ లుపై రైతుల నుంచి అభిప్రాయ సేకరణకోసం మహాజన సభను నిర్వహిం చారు. ఈ సమావేశంలో రైతులుతమ అభిప్రాయాలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ ... రైతులు వ్యక్తపరిచిన ప్రధాన అంశాలను ప్రభుత్వానికి నివేదిక ఇస్తామన్నారు. రైతుల అభిప్రాయాలే ప్రభుత్వానికి అవసరమని ఆ తర్వాత ప్రభుత్వం ఎ విధమైన చర్యలు తీసుకుంటుందో దాని ప్రకారమే ముందుకు వెళదామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్టర్ శ్రీనివాసులు, మండల వ్యవసాయ శాఖ అధికారి షేక్ మున్నా, సీఈఓ బాలరాజు చారి,ఏఈఓ రవీందర్‌రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

పశువుల సంత, తైబజార్ వేలం పాట

కల్వకుర్తి, జూన్ 29 ప్రభాతవార్త: మున్సిపల్ కార్యాలయంలో శనివారం పశువుల సంత, తైబజార్ వేలం పాటను మున్సిపల్ చైర్మన్ సత్యం, కమిషనర్ ఆశిత్‌కుమార్‌ల ఆధ్వర్యంలో నిర్వహించారు. పశువుల సంతను రూ.87 లక్షల 37వేలకు కె.జితేందర్ దక్కించుకున్నారు. తైబజార్ వేలం రూ.15 లక్షల 56వేలకు పి.శ్రీనివాస్ వేలం పాట పాడి దక్కించుకున్నారు. వేలం పాటలో దక్కించుకున్న పశువుల సంత, తైబజార్ కాల పరిమితి 9 నెలల వరకు ఉంటుందన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ షాహేద్, మేనేజర్ రాజాకుమారి, కౌన్సిలర్లు తదితరులు ఉన్నారు.

ఎప్పుడు ఏ సమస్య ఉన్నా సంప్రదించండి

పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులను సత్కరించన ఎస్పీ డి. జానకి

పదవి విరమణ పొందిన ఉద్యోగులను సన్మానిస్తున్న ఎస్పీ

మహబూబ్‌నగర్ బ్యూరో,జూన్ 29 ప్రభాతవార్త: పోలీస్ శాఖలో విధులు నిర్వర్తిస్తూ పదవి విరమణ పొందిన జడ్చర్ల పిఎస్ నుండి ఫొటోగ్రాఫర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎఎస్సై శ్రీనివాసులు, ఏఆర్ హెడ్ క్వార్టర్స్‌లో విధులు నిర్వహిస్తున్న ఏఆర్ ఎస్సై అబ్దుల్ నయీమ్, సయ్యద్ యూసఫ్ అలీ, అబ్దుల్ జమీర్‌ను జిల్లా ఎస్పీ జానకి ధరావత్ ఎస్పీ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. శనివారం తమ సర్వీస్‌ను ముగించుకుని పదవీ విరమణ పొందిన వారిని కుటుంబ సభ్యులతో కలిసి శాలువాలతో సన్మానించారు. ఏండ్లుగా క్రమశిక్షణతో పోలీస్ శాఖలో పని చేస్తూ ప్రజలకు సేవలందించిన అధికారులను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. పదవి విరమణ అనంతరం ప్రభుత్వం నుంచి వారికి చెందాల్సిన అన్ని రకాల ప్రతిఫలాలను త్వరితగతిన అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులకు సూచించారు. అనంతరం పదవి విరమణ పొందిన పోలీసు అధికారుల కుటుంబాల ప్రస్తుత స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా గడపాలని తెలిపారు. భవిష్యత్తులో ఏ విధమైన సహాయం కావాలన్నా వెంటనే తమనుసంప్రదించాలని తెలిపారు.కార్యక్రమంలో అదనపు ఎస్పీరాములు, ఎఆర్ అదనపు ఎస్పీ సురేష్‌కుమార్,డీఎస్పీఎఆర్ శ్రీనివాసులు, ఎఒ రుక్మిణిబాయి, నగేష్ ఆర్ఐఎంటిఒ, జిల్లాపోలీస్ సంఘం అధ్యక్షుడు వెంకటయ్య పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు ఘనంగా సన్మానం

ఉప్పునుంతల,జూన్29 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టబోయే రైతు భరోసా కార్యక్రమానికి రైతుల నుంచి అభిప్రాయాల సేకరణ కోసం నిర్వహించిన మహాజన సభకు హాజరు కావడంతో సింగిల్ విండో చైర్మన్ సత్తు భూపాల్‌రావు ఆధ్వర్యంలో పాలకమండలి సభ్యులు ఎమ్మెల్యే డా.చిక్కుడు వంశీకృష్ణను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యాలయానికి మొట్టమొదట సారిగారావడంతో సింగిల్‌విండో చైర్మన్ చాంబర్, పాలకమండలి సమావేశపు హాలు, అధునాతనమైన వసతులతో బ్యాంకు రైతులకు అందిస్తున్న సేవల పట్ల చైర్మన్, సంఘ సీఈఒ, పాలక మండలి సభ్యులను, సిబ్బందిని అభినందించారు. ఎమ్మెల్యేను సన్మానించిన వారిలో డిసిసిబి డైరెక్టర్, సింగిల్ విండో చైర్మన్ సత్తుభూపాల్‌రావుతో పాటు మాజీ సింగిల్ విండో చైర్మన్‌మద్దు నరెందర్‌రెడ్డి, డైరెక్టర్లు సూరం నారాయణ్‌రెడ్డి, కొత్త రవిందర్‌రావు, మాజీ సింగిల్ విండో చైర్మన్ తిప్పర్తి జగన్మోహన్‌రెడ్డి, రైతు కిసాన్ మేళా మండల అధ్యక్షుడు గోపిరెడ్డి రమేష్‌రెడ్డి, దాసర్లపల్లి నరసింహారెడ్డి, బిసి సెల్ మండల అధ్యక్షుడు మడ్డి తిరుపతయ్యగౌడ్, ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు శ్రీనివాసులు,యూత్ కాంగ్రెస్ ఇంఛార్జి శేఖర్‌గౌడ్, వివిధ గ్రామాల నుంచి వచ్చిన రైతులు పాల్గొన్నారు.

సైక్లింగ్ పోటీలు

మాట్లాడుతున్న బి. గోపాలం

మాగనూరు,జూన్ 29 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర సైక్లింగ్ అకాడమీ అడ్మిని స్

రూ.29 కోట్లతో సమీకృత కార్యాలయాల నిర్మాణం

◆వంగూరు మండలాన్ని మోడల్ మండలంగా తీర్చిదిద్దుతా...
◆ప్రజా సంబంధాలను కొనసాగిస్తే చెరగని ముద్ర
◆అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

వంగూరు, జూన్ 29 ప్రభాతవార్త: వంగూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలను ఒకే చోట నిర్మించడానికి రూ.29కోట్ల రూ॥లను రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి మంజూరు చేశారని, వంగూరు మండలాన్ని మోడల్ మండలంగా తీర్చిదిద్ది ఈ మండల ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పేర్కొన్నారు. శనివారం వంగూరు మండల కేంద్రంలో ఎంపీపీ భీమమ్మలాలు యాదవ్ అధ్యక్షతన నిర్వహించినమండల సర్వసభ్య సమావేశానికి అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు ప్రజా సంబంధాలను కొనసాగించి ప్రజలతో మమేకమై పాలన నిర్వర్తిస్తే మృతి చెందిన కూడా తమ పేరు చిర స్థాయిగా నిలుస్తుందని ఆయన అన్నారు. వంగూరు మండలాన్ని రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు తెచ్చే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారని, అచ్చంపేట నియోజక వర్గంలోని ప్రతి మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరిచి నియోజకవర్గాన్ని తెలంగాణ రాష్ట్రంలోనే అగ్రగా మీగా నిలిపేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించనున్నట్లు ఆయన పేర్కొ న్నారు. మండలంలో రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని, త్వరలోనే శంకుస్థాపన నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని, షిప్టింగ్ ప్రాసెస్ ప్రకారం ఇండ్లపై ఉన్న విద్యుత్

ఎమ్మెల్యేను సన్మానిస్తున్న ప్రజా ప్రతినిధులు

వైర్లను మార్చేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నా మన్నారు. జూలై 2వ తేదీన పంచాయతీ రాజ్ మంత్రి వర్యులు సీతక్క రానున్నారని, ప్రతి మండలానికి రూ.5కోట్లు మంజూరు చేయించి ఒక మహిళా సంఘాల అభివృద్ధి కొరకు రూ.2కోట్లను మంజూరు చేయించి ఆ నిధులతో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేసి మహిళల అభ్యున్నతి కోసం కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. వంగూరుమండలాన్ని అన్నివిధాలుగా తీర్చిదిద్ది రాష్ట్రంలో ఎక్కడ కార్యాలయాలు నిర్మించాలన్న వంగూరు మండలాన్ని ఆదర్శంగా తీసుకొని నిర్మించే విధంగా మండల కేంద్రంలో నిర్మించే సమీకృత కార్యాలయాలను నిర్మిస్తామన్నారు.పదవి కాలం పూర్తి కావడంతో ఎంపీపీ, ఎంపీటీసీ, జెడ్పీటీసీలను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. పదవి కాలం పూరైన మీ ఆలోచన మేరకు గ్రామాలాభివృద్ధి కోసం సలహాలు, సూచనలు తీసుకొని అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు నిర్వహిస్తామని ఆయన అన్నారు.

ప్రజల ఆరోగ్యాల కోసం నిరంతరం పనిచేస్తా
-అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

నల్లమల్ల ప్రాంతంలో జీవిస్తున్న ప్రజలందరి ఆరోగ్య బాగు కోసం నిరంతరం పాటు పడుతానని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధిగా కొనసాగుతూనే తన వృత్తి ధర్మాన్ని కొనసాగిస్తూ నియోజకవర్గంలో ఉన్న ప్రజల ఆరోగ్యాలను కాపాడేందుకు నియోజకవర్గంలో ఉన్న 7 మండలాల్లో ఉన్న ప్రభుత్వాసుపత్రుల్లో ప్రత్యేక క్యాంప్‌లను నిర్వహించి ప్రజల ఆరోగ్య సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిఎనుముల రేవంత్‌రెడ్డి ప్రొత్సాహంతో నియోజకవర్గంలోని ప్రజలందరి ఆరోగ్యాలను బాగు చేయడమే తన లక్ష్యమని, ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించుకోలేని నిస్సాహా స్థితిలో ఉన్న ప్రజలకు తోడ్పాటునందించి నేనున్నానే ధైర్యాన్ని కల్పించి ఎంత పెద్ద ఆరోగ్య సమస్య అయిన శిబిరాల్లోనే శస్త్ర చికిత్సలు నిర్వహించి ప్రజలకు అండు బాటులో ఉంటానని ఆయన పేర్కొన్నారు.

భాగోద్వేగానికి గురైన ఎంపీపీ భీమమ్మ...

చివరి సర్వసభ్య సమావేశానికి అధ్యక్షత వహించి ప్రసంగిస్తూ ఎంపీపీ భీమమ్మ భాగోద్వేగానికి గురయ్యారు. ఐదు సంవత్సరాల కాలంలో తనకు తోడూ ్పటునం దించి ప్రజాపాలన ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు తనకు తోడ్పాటు నందించినఅధికారులకు, ప్రజా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలుపుతూ కంటతడి పెట్టారు. రానున్న కాలంలో జరిగే ఎన్నికల్లో తమకు అవకాశం వస్తే ప్రజా సేవకై నిరంతరం కృషి చేస్తానని, ప్రజల సమస్యలను పరిష్కరిం చేందుకు ఎల్లవేళలాఅధికారం ఉన్నలేకపోయిన ప్రజలకుఅండుబాటులో ఉండి వారి సమ స్యల్లో పాలు పంచుకొని పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు.

విరమణ పదవికే కానీ.. ప్రజా సేవకు కాదు
-జెడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్

ప్రజాస్వామ్యంలో ప్రజల మద్దతుతో గెలుపొంది ప్రజా ప్రతినిధిగా కొన సాగుతూ పదవి కాలం ముగియగానే పదవి విరమణ పొందుతారని, కానీ పదవి విరమణ పదవికే కానీ ప్రజా సేవకు కాదని జెడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్ అన్నారు. ప్రజల సహకారంతో గ్రామాలను అభివృద్ధి పర్చుకునేందుకు పదవితో సంబంధం లేదని, ప్రజల మద్దతు కూడగట్టుకొని అభివృద్ధికి బాటలు వేసేందుకు కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కేవీఎన్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ కుదుముల సురేందర్‌రెడ్డి, జిల్లా కోఆప్షన్ సభ్యులు హామీద్, వైస్ ఎంపీపీ సంధ్యా నర్సింహ్మారెడ్డి, తహసీల్దార్ కిరణ్మమై, ఎంపీడీఓ విజయ్‌భాస్కర్, ఎంఈఓ శంకర్‌నాయక్, వ్యవసాయాది

జెడ్పీ వైస్ చైర్మన్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే, ప్రజా ప్రతినిధులు

ఎంపీపీ భీమమ్మలాలుయాదవ్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే, జెడ్పీ వైస్ చైర్మన్

రైతులు తప్పనిసరిగా భూసారా పరీక్షలు చేయించుకోవాలి

భూసారా పరీక్షల కోసం మట్టి నమూనాలు సేకరిస్తున్న దృశ్యం

వెల్దండ, జూన్ 29 ప్రభాతవార్త: ప్రతి రైతు తమ భూముల్లో భూసారా పరీక్షలు చేయించి భూముల్లో అధిక దిగుబడుల నిచ్చే పంటలను సాగు చేయాలని పెద్దాపూర్ గ్రామవ్యవసాయ విస్తరణాధికారి గణేష్ తెలిపారు. వెల్దండమండలం పెద్దాపూర్ గ్రామంలో రైతుల పొలాల్లో భూసార పరీక్షల నిమిత్తం మట్టి నమూనాలను సేకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ వ్యవసాయ పొలాల్లో భూసార పరీక్షలు చేయించుకొని సారాన్నిబట్టి పంటలను సాగు చేసుకోవాలని ఆయన సూచించారు.

రానున్న ఎన్నికలపై కసరత్తు...
-ఉప్పలతో మాజీ ఎమ్మెల్యేల కలయిక...

ఉప్పల వెంకటేష్‌తో మాజీ ఎమ్మెల్యేలు

కల్వకుర్తి, జూన్ 29 ప్రభాతవార్త: స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని బీఆర్ఎస్ పార్టీ నుంచి అభ్యర్థుల నియామకంపై ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన మాజీ ఎమ్మెల్యేలు గువ్వల బాలరాజు, రాజేందర్‌రెడ్డి, ఆల వెంకటేశ్వర్‌రెడ్డిలు మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్‌ను హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 7 నెలలు గడుస్తున్న సమయంలో ఎన్నికలకు ముందు ఇచ్చినహామీలను నేరవేర్చకుండా కాలయాపన చేస్తుందని వారు పేర్కొన్నారు.ఇచ్చిన హామీలను నేరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజల ముందు దోషులుగా నిలబెట్టేందుకు భవిష్యత్తు కార్యాచరణను, ప్రణాళికను రూపొందించేందుకు కసరత్తు చేపడుతున్నామని వారు పేర్కొన్నారు. రాష్ట్రంలో జరగబోయే జిల్లా,మండల పరిషత్,గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను బరిలి దించి కాంగ్రెస్ బూటకపు మాటలను ప్రజలకు వివరించికాంగ్రెస్ ప్రభుత్వానికిచంపపెట్టుబేసేవిధంగా కృషి చేస్తామన్నారు.

మానవత ఫౌండేషన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులకు వైద్య శిబిరం

మున్సిపల్ కార్మికులకు మందులను అందజేస్తున్న దృశ్యం

కల్వకుర్తి, జూన్29 ప్రభాతవార్త: మానవత ఫౌండేషన్ ఆధ్వర్యంలో కల్వకుర్తి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కార్మికులకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. వైద్య శిబిరాన్ని డాక్టర్ దామోదర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యంలు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతినిత్యం మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ మనందరికి సేవలు చేస్తున్న మున్సిపల్ కార్మికుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. మానవత ఫౌండేషన్ ఫౌండర్ డాక్టర్ రమ్యసౌజన్య మాట్లాడుతూ ఇళ్లలో, రోడ్లపై ఉన్న చెత్తను తరలించడంలో మున్సిపల్ కార్మికుల జీవితం ముడిపడి ఉందని, ఇలాంటి వారి ఆరోగ్యాలను దృష్టిలో ఉంచుకొని మున్ముందు మరిన్ని వైద్య సేవలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్‌కుమార్, మానవత ఫౌండేషన్ సభ్యులు డాక్టర్‌శరత్ వీరమళ్ల, డాక్టర్‌రంజిత్ వీరమళ్ల, సందీప్, మురళి, ప్రవీణ్, ఉదయ్ తదితరులు ఉన్నారు.

పాడి రైతులకు పాల బిల్లులు చెల్లించాలి

రైతులకు పాల బిల్లులు మంజూరు చేయాలని ఆందోళన చేస్తున్న దృశ్యం

వెల్దండ, జూన్29 ప్రభాతవార్త: పాడి మీద ఆధారపడి జీవిస్తున్న రైతులకు సకాలంలో పాల బిల్లులు చెల్లించకుండా పాడి రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందని బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వై.శేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలో విజయ పాల డైరీ వద్ద రైతులతో కలిసి బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వై.శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయానికి అనుసంధానంగాపాడి పశువులనుపెంచుకొని పాలను ప్రభుత్వానికి విక్రయిస్తే నెల నెల చెల్లించాల్సిన డబ్బులు చెల్లించకుండా కాలయాపన చేస్తూ వారికి ఆర్థిక ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. ప్రభుత్వం సకాలంలో రైతులకుపాడి బిల్లులు మంజూరు చేసివారిని ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులుకుర్మిద్ద యాదగిరి, పీఎసీఎస్ వైస్ చైర్మన్‌రాజేందర్‌రెడ్డి, గెల్వయ్యతో పాటు పాడి రైతులు తదితరులు ఉన్నారు.

డిఎస్ మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు
డి. శ్రీనివాస్‌కు కాంగ్రెస్ నేతల సంతాపం

బీజినపల్లి,జూన్ 29 ప్రభాతవార్త: మాజీ మంత్రి, సీనియర్ రాజకీయ నేత ధర్మపురి శ్రీనివాస్ (డి. శ్రీనివాస్) మృతి పట్ల కాంగ్రెస్ నేతలు సంతాపం వ్యక్తం చేశారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో డీఎస్ చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ డి. శ్రీనివాస్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మంత్రిగా, ఎంపిగా, పిసిసి చీఫ్‌గా ఈ ప్రాంత అభవృద్ధి కోసం ఎంతో కృషి చేశారని గుర్తు చేసుకున్నారు. డి. శ్రీనివాస్ మరణం తెలంగాణ ప్రజలకు తీరని లోటని అన్నారు. విద్యార్థి సంఘం నాయకుడిగా రాజకీయాల్లోకి వచ్చి ఎస్ఎస్‌యువ, యువజన కాంగ్రెస్‌లో పనిచేశారన్నారు. 1998లో ఉమ్మడి ఏపీ పిసిసి అధ్యక్షుడిగా సేవలందించి సోనియాగాంధీకి విధేయు నిగా గుర్తింపు తెచ్చుకున్నారని డీఎస్ సేవలను గుర్తు చేసుకున్నారు. తెలం గాణ రాష్ట్ర సాధనలో డీఎస్‌కీలక పాత్ర పోషించారని ఆయన సేవలు చిరస్మ రణీయమన్నారు.సంతాప కార్యక్రమంలో మలిశెట్టి వెంకటస్వామి, అమృత్‌రెడ్డి,గంగనమోని తిరుపతయ్య,ముక్తార్‌భాషా, బంగారయ్య, రాములు, ఈశ్వర్, నజీర్, హరీష్‌రెడ్డి, పర్వతాలు, మహెందర్, మహమూద్ ఖాన్, కృష్ణారెడ్డి,గోపాల్‌రెడ్డి, మధుసూదన్, చంద్రగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వర్షాకాలంలోనూ నీటి ఎద్దడి తప్పదా?!

ట్యాంకర్ ద్వారా బీసీ కాలనీలో మంచినీటి సరఫరా కొనసాగుతున్న దృశ్యం

ఆత్మకూర్ జూన్ 29 ప్రభాతవార్త: ప్రస్తుత వర్షాకాలం సీజన్లోనూ ఆత్మకూరు పట్టణంలో మంచినీరు దొరకక ప్రజలు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారని వర్షాకాలంలోనూ తమకు నీటి ఎద్దడి తప్పదా అంటూ పలువురు ఆయా కాలనీలకు చెందిన ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మిషన్ భగీరథ ద్వారా మంచినీరు సరఫరా చేయాల్సిన అధికారులు గడిచిన వారం రోజులుగా మిషన్ భగీరథ పైపులు లీకేజీ కావడంతో మంచినీటి సరఫరా నిలిచిపోయిన విషయం విధితమే గత రెండు రోజుల క్రితం ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ నాగరాజు రెండు రోజుల్లోగా మిషన్ భగీరథ ద్వారా మంచినీటి సరఫరా కొనసాగిస్తామని ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఫలితం కానరాకపోవడం విశేషం పట్టణంలోని బీసీ కాలనీ సంజయ్ కానీ తదితర కాలనీలో మంచినీరు దొరకక ప్రజలు తీవ్ర ఇక్కట్ల గురవుతున్నారు. మున్సిపల్ అధికారుల సూచనల మేరకు ఆయా కాలనీలకు మంచినీటి ట్యాంకర్ల ద్వారా మంచినీటి సరఫరా గావిస్తున్నారు. ట్యాంక్ రాగానే మహిళలో పురుషులు అనే భేదం లేకుండా మంచినీటి కోసం ఎగబడుతుండడం విశేషం ఇప్పటికైనా అధికారులు స్పందించి మిషన్ భగీరథ పథకం ద్వారా మంచినీటి సరఫరా గావించాలని పలువురు ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

వీధి కుక్కల తొలగింపుపై వినతి

మున్సిపల్ అధికారికి వినతిపత్రం ఇస్తున్న నాయకులు

కొత్తకోట జూన్29 ప్రభాతవార్త: కొత్తకోట మున్సిపాలిటీలో వీధి కుక్కలు విపరీతంగా పెరగడంతో వాటిని నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలని 11 వ వార్డు బిఆర్ఎస్ ఇంచార్జ్ అయ్యన్న ఆధ్వర్యంలో యువకులతో కలిసి మున్సిపల్ అధికారులకు వినతి పత్రం అందజేశారు. వీధి కుక్కల వల్ల చిన్నపిల్లలు భయం దోళనకు గురవుతున్నారని వివరించారు. గతంలో మాదిరిగా వీధి కుక్కలను తొలగించే కార్యక్రమం చేపట్టారో అదే విధంగా మరోసారి వీధి కుక్కలను పట్టుకునే వారిని పిలిపించి చిన్నపిల్లల ప్రాణాలు కాపాడాలని కోరారు. ఇటీవల కొత్తకోటలో విధి కుక్కలు చిన్నపిల్లలను కరిచిన సంఘటనలు ఉన్నాయని కాలనీలో తిరగాలంటే తల్లిదండ్రుల సైతం బయటపడుతున్నారని చెప్పారు. ఇప్పటికైనా వీధి కుక్కలను తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, మహేష్, వికాస్ తదితరులు పాల్గొన్నారు.

పిసిసి మాజీ అధ్యక్షుడు డి.శ్రీనివాస్‌కి నివాళులు అర్పించిన జడ్పిచైర్మన్



గద్వాల ప్రతినిధి జూన్ 30 ప్రభాతవార్త: జెడ్పి చైర్‌పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇంచార్జి సరితమ్మ ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి , పీసీసీ మాజీ అధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాస్ మరణం పట్ల జెడ్పిచైర్‌పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జి సరిత తిరుపతయ్య సంతాపం ప్రకటించారు. జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జెడ్పి చైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య, మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ధర్మపురి శ్రీనివాస్ చిత్రపటాన్నికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సరిత తిరుపతయ్య మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో పీసీసీ అధ్యక్షునిగా, తెలంగాణ ఉద్యమ సందర్భంలోనూ, కాంగ్రెస్ రాజకీయ ప్రస్థానంలో ఆయన తన ప్రత్యేక ముద్రను చాటుకున్నారని గుర్తు చేసుకున్నారు. డిఎస్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ , వారి కుటుంబ సభ్యులకు సరితమ్మ తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ కార్పోరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్ప, మధుసూదన్ బాబు, పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఇసాక్, కౌన్సిలర్లు కబీర్ దాస్ అనిత, నర్సింహులు, నరహరి గౌడ్, టి.శ్రీనివాసులు, శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్, అమరవాయి కృష్ణరెడ్డి, మల శ్రీనివాసులు, నాగేంద్ర యాదవ్, కొత్త గణేష్, ఆర్.శ్రీధర్, మ్యడం రామకృష్ణ, పరుశ వివిధ గ్రామాల పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హైకోర్టు న్యాయవాది అమరేందర్‌రెడ్డికి డాక్టరేట్

మహదేవునిపేట గ్రామస్తుల హర్షం

డాక్టరేట్ అందుకుంటున్న హైకోర్టు న్యాయవాది అమరేందర్‌రెడ్డి

బిజినేవల్లి,జూన్29 ప్రభాతవార్త: మహదేవునిపేట గ్రామస్తుడు హైకోర్టు న్యాయవాది అమరేందర్‌రెడ్డికి డాక్టరేట్ ప్రధానం చేయడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. భోపాల్‌లోని మానస సరోవర్ గ్లోబల్ యూనివర్సిటీలో స్నాతకోత్సవ వేడుకను శుక్రవారం సాయంత్రం నిర్వహించారు. మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి డా. మోహన్‌యాదవ్, ఉన్నత విద్యాశాఖ మంత్రి ఇంద్రసింగ్ పర్మార్, హుజూర్ భోపాల్, శాసనసభ సభ్యుడు ఇంద్రాసింగ్ పర్మార్, ఆరోగ్య భారతి జాతీయ ఆర్గనైజింగ్ సెక్రెటరీ రామేశ్వరశర్మ, యూనిర్సిటీ ఛాన్స్‌లర్ తివారీ కార్యక్రమంలో డాక్టరేట్ ప్రధానం చేశారు. అమరేందర్‌రెడ్డి తన థీసిస్‌లో కృత్రిమ మేధస్సులో చట్టపరమైన, నైతిక పరమైన చిక్కులు,కంప్యూటర్ సైన్స్,ఇన్ఫర్మేషన్ టెక్నాలజీకి ప్రత్యేక సూచన. చట్టానికి వ్యతిరేకంగా కృత్రిమ మేధస్సు అనే అంశంపై మొదటి పిహెచ్‌డిగా ప్రత్యేక మెడల్‌తో హైకోర్టు న్యాయవాది అమరేందర్‌రెడ్డిని సత్కరించారు. ఈ సందర్భంగా డా. అమరేందర్ మాట్లాడుతూ రాబోతున్న రాపిడ్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్, ఇంటెలిజెన్స్‌తో అనేక చట్టపరమైన, నైతిక, మానవ హక్కుల చిక్కులు ఎదురవతున్నాయన్నారు. అంతే కాకుండా ఇటీవల సార్వత్రిక ఎన్నికల్లో, భారత హోం మంత్రి అమిత్‌షా విడియోను లోపభూయిష్ట విడియో ఉపయోగించి మార్చారని, ప్రముఖ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ కుమార్తె,సీనియర్ నటి రష్మికమందన్న, మొదలైన డీప్ ఫేక్ విడియోలు వైరల్ అయిన విషయం తెలిసిందే. అంతే కాకుండా ఇప్పటికే 86 కోట్ల భారతీయుల సమాచారం ఇత దేశాల వారిచే దొంగిలించబడ్డది. ఇది కాకుండా, ప్రపంచ వ్యాప్తంగా, కృత్రిమ మేధస్సు పై అనేక ఇతర ఆరోపణలు ఉన్నాయి.ఇక్కడ మానవ గోప్యత, భద్రత, పారదర్శకత,జవాబుదా రీతనం, నిరుద్యోగం మొదలైన వాటికి పెద్ద ముప్పు ఉంది. ఈ సమస్యలన్నింటిని అధిగమించడానికి, అతను తన థిసీస్‌లో, ఏకీకృత అంతర్జాతీయ, సాంకేతిక చట్టాలు ఏర్పాటు చేయటం ఒక్కటే మార్గమని పేర్కొన్నారు. 2023 డిసెంబర్‌లో న్యూఢిల్లీలో జరిగిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై అంతరాజీయ సదస్సులో భారతప్రధాని మోదీ కూడాఇదే విషయాన్ని ప్రకటించారనిగుర్తు చేశారు.ఆర్టిఫిషియల్ఇంటెలిజెన్స్‌కు భవిష్యత్తులో తలెత్తే సమస్యలను అధిగమించడానికి పరిశోధనను కొనసాగిస్తానని, ఈ డాక్టరేట్ తన తల్లిదండ్రులు లక్ష్మి,కీ॥శే॥ విష్ణువర్ధన్‌రెడ్డిలకుఅంకితం చేస్తున్నానని తెలిపారు. డాక్టరేట్ సాధించడంపట్ల గ్రామస్తులు అమరేందర్‌రెడ్డికి అభినందనలు తెలిపారు.

కౌన్సిల్ అంటే చైర్మన్ కమిషనరే కాదు

- ప్రతి సభ్యుడు తమ సమస్యను తెలపాలి
- గతంలో ఇలా లేకుండే..
- మహబూబ్‌నగర్ అభివృద్ధే ధ్యేయం
- వర్షపునీరు ఇండ్లలోకి రాకుండా చర్యలు
- మున్సిపాలిటీలో కుక్కల బెడదను తొలగిస్తాం
- మున్సిపల్ సమావేశంలో చైర్మన్ ఆనంద్‌గౌడ్

మాట్లాడుతున్న మహబూబ్‌నగర్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్

మహబూబ్‌నగర్ బ్యూరో,జూన్ 29 ప్రభాతవార్త: గత ప్రభుత్వంలో కౌన్సిల్ సమావేశం అంటే కమిషనర్, చైర్మన్ కలిసి ఏర్పాటు చేసి మమ అనిపించే వారని, ఏకపక్షంగా నిర్ణయం జరిగేదని, కానీ ప్రస్తుతం ప్రతి సభ్యుడికి తమ సమస్యను తెలుపుకునే అవకాశం ఉన్నందుకు ఇప్పుడు చాలా సంతోషంగా ఉందని మహబూబ్‌నగర్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్ అన్నారు. గతంలో కౌన్సిల్ సమావేశం అంటే పార్టీలకతీతంగా మహబూబ్‌నగర్ పట్టణ అభివృద్ధికి కృషి చేద్దామని మున్సిపల్ చైర్మన్ పిలుపునిచ్చారు. శనివారం మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మున్సిపల్ కౌన్సిల్ చర్చో పచర్చల తర్వాత పూర్తయింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకులు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నా నేటి కౌన్సిల్లో దానికి తావులేదని స్పష్టం చేశారు. నేటి కౌన్సిల్లో సంపూర్ణంగా మౌలిక వసతులపైనే దృష్టి కేంద్రీకరించామని మున్సిపల్ చైర్మన్ పేర్కొన్నారు. వేసవిలోనూ ఎక్కడ నీటి ఎద్దడి తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు వివరించారు. మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి సహకారంతో నిధులు సమకూర్చుకుంటూ సిసి డ్రైన్లు, మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. తమకాలనీలో పర్యటించినప్పుడు కుక్కల బెడద ఉందని మహిళలు తమ దృష్టికితీసుకు వచ్చారని కుక్కలనుతరలించడంలో కొంత టెక్నికల్‌గా ఇబ్బంది ఎదురవుతుందని తెలిపారు. మరొకసారి సమీక్షించి కుక్కల బెడద నుంచి ప్రజలకు విముక్తి కల్పిస్తామని తెలిపారు. వైస్ చైర్మన్ షబ్బీర్‌అహ్మద్, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

హాజరైన సభ్యులు

కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటా: రాష్ట్ర బిజెపి నేత

బిజెపి కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న లక్ష్మీకాంత్ రెడ్డి

ఆత్మకూర్ జూన్29 ప్రభాతవార్త: మొత్తం నియోజకవర్గంలోని బిజెపి కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సేవే పరమావధిగా పనిచేస్తానని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి అన్నారు. శనివారం రోజు ఆత్మకూరు మండలంలోని బాకృష్ణపూర్ గ్రామంలో అధికార పార్టీకి చెందిన కార్యకర్తలు బిజెపి కార్యకర్త కుమ్మరి ఈశ్వర పై అకారణంగా దాడి చేయడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. గ్రామంలో పర్యటించి బిజెపి కార్యకర్తలు ఎవరు అధైర్య పడగలను మహబూబ్‌నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణమ్మ ఆశీస్సులతో మఖ్తల్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి పరచేందుకు చర్యలు చేపడతామని కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి అధికార పార్టీ నేతల ఆగడాలను అడ్డుకుంటామని ఆయన హెచ్చరించారు. అంతకుముందుగా బిజెపి కార్యకర్త బోయ మహేష్ తండ్రి గత 15 రోజుల క్రితం మరణించిన విషయాన్ని తెలుసుకొని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా కాంత్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం ఆత్మకూరులోని సిఐ కార్యాలయంలో సిఐని కలిసి అధికార పార్టీ నాయకులు తమ పార్టీ కార్యకర్తల పై చేస్తున్న దాడులను అరికట్టాలని ఆ కారణంగా దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన సిఐకి విజ్

బోలెరో వాహనం బోల్తా

● 25 మందికి గాయాలు...

● ముగ్గురి పరిస్థితి విషమం

క్షతగాత్రులను ఆసుపత్రికి తరలిస్తున్న దృశ్యం

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 29 ప్రభాత వార్త: కోడేరు మండల కేంద్రంలోని శివారులో కూలీలతో వెళ్తున్న బోలెరో వాహనం బోల్తా పడిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం... కోడేరు గ్రామానికి చెందిన బద్దుల రాము తన జీవనోపాధి కొరకు మహాసముద్రం,కోడేరు గ్రామాలకు చెందిన కూలీలనుతాడూర్‌కు తీసుకెళ్తుండగా కోడేరు గ్రామ శివారులో బోలెరో వాహనం అదుపు తప్పి బోల్తా పడిందని ఎస్ఐ కురుమూర్తి తెలిపారు. బోలెరోలో 40 మంది కూలీలు ఉండగా 25 మందికి గాయాలు కాగా,అందులో ముగ్గురు పరిస్థితి విషమంగా ఉందన్నారు. గాయపడ్డ క్షతగాత్రులను నాగర్‌కర్నూల్ ఏరియా ఆసుపత్రికి 108 అంబులెన్స్‌లో తరలించారు. డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ప్రమాదం చోటు చేసుకున్నట్లు తెలిపారు.

చెట్టును ఢీకొట్టిన స్కూల్ బస్సు

● మద్యం మత్తులో బస్సు డ్రైవర్ ● ప్రమాదానికి గురైన అనూస్ ప్రైవేటు పాఠశాల బస్సు

● నలుగురు విద్యార్థులకు తీవ్ర గాయాలు ● పోలీసుల అదుపులో బస్సు డ్రైవర్

● పాఠశాల యాజమాన్యం పై విద్యార్థుల తల్లిదండ్రుల ఆగ్రహం

చింత చెట్టుకు ఢీ కొట్టిన బస్సు

ప్రమాదంలో గాయపడిన స్కూల్ విద్యార్థి

వనపర్తి ప్రతినిధి జూన్ 29 ప్రభాతవార్త: వనపర్తి జిల్లా కేంద్రంలోని అనూస్ పాఠశాల బస్సు శనివారం సాయంత్రం రాజనగరం శివారులో బాపని గేరి దగ్గర ఉన్న చింత చెట్టుకు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులకు తీవ్రగాయాలు కాగా వారిని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారుమునిగిళ్ళ గ్రామానికి చెందిన బస్సు డ్రైవర్ మద్యం సేవించి బస్సు నడప డంతో అతివేగంగా వచ్చి మలుపు దగ్గర ఉన్న చింత చెట్టును ఢీకొట్టడంతో బస్సు పెద్ద ఎత్తున ధ్వంసం అయింది ప్రమా దం గురించి వనపర్తి రూరల్ పోలీ సులకు సమాచారం ఇవ్వడంతో వారు సంఘటన స్థలానికి చేరుకున్నారు. ప్రమాదంలో గాయపడిన వారిని అప్ర మత్తంగాగాయపడిన విద్యార్థులను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు, బస్సులో ప్రయాణిస్తున్న 20మంది విద్యార్థులు అందులో నలుగురికి బలమైన గాయాలు తగిలాయి డాక్టర్లను ఆరా తీయగా అవుట్ ఆఫ్ డెంజర్‌గా అని తెలిపారు.

మద్యం మత్తులో స్కూల్ బస్సు డ్రైవర్: ఎస్సై జలంధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారంగావనపర్తి రాజనగరం సమీపంలోబావనగేరి మలుపుదగ్గర గలచింత చెట్టుఢీ కొట్టినట్లు సమాచారం రావడంతోఅక్కడికి వెళ్లి చూడగా బస్సు డ్రైవర్ కి బ్రీత్ అనలైజర్ టెస్ట్ చేయగా మద్యం సేవించినట్లు గుర్తించామని తెలిపారు. శంపిల్‌కలెక్ట్ చేసిల్యాబ్‌కు పంపించామని,రిపోర్ట్ వచ్చినతర్వాత వాటి ఆధారం గాబస్సు నడిపిన డ్రైవర్‌పై కేసుబుక్ చేయడం జరుగుతుందని ఎస్సై తెలిపారు.

డికె అరుణ ఇంటి ముట్టడి ఉద్ధృతం

విద్యార్థి సంఘాల నాయకలను అరెస్టు చేసిన పోలీసులు

మహబూబ్‌నగర్ బ్యూరో,జూన్ 29 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర కమిటి పిలుపు మేరకు మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ఎంపి డికె అరుణ ఇల్లు ముట్టడించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ పార్లమెంట్‌లో నీట్ పరీక్షపై డికె అరుణ మాట్లాడాలంటూ నినాదాలు చేశారు. దేశవ్యాప్తంగా 24 లక్షల మంది విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మాత్రం విద్యార్థుల గురించి ఆలోచించడం లేదని అన్నారు. దేశ వ్యాప్తంగా నీట్ రద్దుచేసి తిరిగి మళ్లీ రీ ఎగ్జామ్ నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. డికె అరుణ ఇంటి ముట్టడి వద్ద తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఎన్నికల కన్నా ముందు విద్యార్థులకు బిజెపి అండగా ఉంటామని చెప్పి ఎన్నికల తర్వాత విద్యార్థులను పట్టించుకునే నాథుడు లేరని వారు తెలిపారు. లక్ష రూపాయలకు బిజెపి ప్రభుత్వం నీట్ పేపర్లు అమ్ముకుంటుందని తెలిపారు. ఎన్‌టిఎ సంస్థను రద్దు చేసే వరకు పోరాటం ఆగదని అన్నారు.పార్లమెంటులో నీట్ పరీక్ష రద్దు చేస్తున్నామని తీర్మాణం చేయాలని వారు డిమాండ్ చేశారు. లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని వారు తెలిపారు.ఇంటిముందు శాంతియుతంగా నిరసన తెలుపుతుంటే పోలీసులు,నాయకులను అరెస్టు చేసి ఒకటవ పోలీసు స్టేషన్‌కు తరలించారనిఅన్నారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం స్పందించి నీట్ విద్యార్థులకు న్యాయం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు భరత్, ఉపాధ్యక్షుడు నందు, నాయకులు ఎస్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు పాల్గొన్నారు.

ప్రజాపాలన దరఖాస్తుల పరిశీలన

భూత్పూర్, జూన్29, ప్రభాతవార్త: ప్రజాపాలనలో ప్రజలు కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీల పథకాల అమలులో భాగంగా గృహలక్ష్మి పథకంలో 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు సరఫరా కోసం దరఖాస్తు కొన్న అభ్యర్థనల్ని శని వారం భూత్పూర్ ఎంపిపి కదిరే శేఖర్‌రెడ్డి పరిశీలించారు.మహిళలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గృహ జ్యోతి,గృహలక్ష్మి పథకాల క్రింద రు.500లకే గ్యాస్ సిలెండర్, 200యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు వంటి పథకాలకు ప్రభుత్వం నిర్వహించిన ప్రజాపాలనలో అర్హులైన మహిళలు దరఖాస్తులు చేసుకున్నారు.అయితే కొంతమందికి ఈగృహజ్యోతి కింద200యూనిట్లలోపు ఉచిత విద్యుత్తు సరఫరాకు ఆన్‌లైన్ లో ఫీడ్ కానందున పథకం వర్తింపని మహిళల దరఖాస్తుల్ని మున్సి పాలిటీ,మండల పరిషత్ కార్యాలయాల్లో తిరిగి రీ ఎంట్రీ చేస్తున్న నేపథ్యంలోఎంపిపి కార్యాలయంలో ఎంపిపికదిరే శేఖర్‌రెడ్డి దరఖాస్తుల్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ప్రభాకర్‌చారి,ఎంపిఓ శ్రీదేవి, ఎంపిటీసీలు, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

గ్రామాలలో సోదరభావంతో కలిసి ఉండాలి

ఇటిక్యాల,జూన్ 29 ప్రభాతవార్త: గ్రామాలలో కుల మతాలకతీతంగా ప్రజలు సోదరభావంతో కలసి ఉండాలని ఆర్ఐ భీమ్‌సేన్‌రావు గ్రామ ప్రజలకు సూచించారు. శనివారం పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని మునగాల గ్రామంలో పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా గ్రామ ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ విధంగా గ్రామంలోని దళితుల పట్ల కుల వివక్షత చూపరాదని అన్ని కులాలు, అన్ని మతాల వారు సోదర భావంతో మెలిగిగ్రామాభివృద్ధికి పాటుపడాలని కోరారు.కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ అలీభాష, పంచాయతీ కార్యదర్శి రమ్య, అంగన్‌వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

భూ ఆక్రమణలపై ఎమ్మార్వో దర్యాప్తు

భూత్పూర్, జూన్ 29, ప్రభాతవార్త: భూత్పూర్ మున్సిపల్ పరిధిలోని ఒకటవ వార్డు సిద్దయ్యపల్లి వద్ద మైసమ్మకుంట సర్వేనెంబర్ 195లో కుంటలో భూఆక్ర మణ జరిగిందని అందిన ఫిర్యాదు మేరకు భూత్పూర్ తహసిల్దార్ రాజు ఇతర అధికారులు మైసమ్మకుంటకు చేరుకుని విచారణ చేపట్టి ఇక్కడ ఆక్రమణ దారులపై చర్యలు తీసుకుంటామని బోర్డునేర్పాటు చేశారు.అయితే ఇందులో ఓ పట్టాదారు కుంటకు సంబంధించిన భూమిలో తహసిల్దార్ సమక్షంలో ఏర్పాటు చేసిన నోటీస్ బోర్డును ధ్వంసం చేసినట్లు మండల రెవెన్యూ అధికారుల చెబుతున్నారు. ఇట్టి వ్యక్తిపై తగిన చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ రాజు యు తెలిపారు.విచారణ కార్యక్రమంలో ఎఈఈ సురేష్ రెవెన్యూ సిబ్బందితో పాటు భూత్పూర్ పోలీసులు పాల్గొన్నట్లు తహసిల్దార్ తెలిపారు.

ధరణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు

సిసిఎల్‌ఏ కమిషనర్ నవీన్ మిట్టల్

పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, తహసీల్దార్లతో విడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష

విసిలో మాట్లాడుతున్న సిసిఎల్‌ఏ కమిషనర్ నవీన్ మిట్టల్,హాజరైన కలెక్టర్

మహబూబ్‌నగర్ బ్యూరో,జూన్ 29 ప్రభాతవార్త: జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి పరిష్కారానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సిసిఎల్‌ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్‌లను ఆదేశించారు. శనివారం సిసి ఎల్‌ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ హైదరాబాద్ నుంచి జిల్లా కలెక్టర్ల తో పెండింగ్ ధరణి సమస్యల పరిష్కారంపై విడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జూన్ 15 నుంచి జూన్ 28 వరకు పెండింగ్ ధరణి దరఖాస్తులపరిష్కారానికి తీసుకున్న చర్యలపై జిల్లాల వారిగా అడిగి తెలుసుకున్నారు. ఎన్ఆర్ఐ పట్టా పాస్‌పుస్తకం, కోర్టు కేసు, కోర్టు వివాదంలో ఉన్న పట్టా పాస్‌పుస్తకం, డేటా కరెక్షన్, జిపిఏ, ప్రొహిబిటెడ్ ప్రాపర్టీ, నూతన పట్టా పాస్ పుస్తకాల జారీ/ నాలా, ఖాతామెర్జింగ్, భూసంబంధిత ఫిర్యాదులు, నాలా పిపిబి, పెండింగ్ మ్యూటేషన్, నక్సేషన్, అర్బన్ ల్యాండ్ మొదలగు అంశాలపై వచ్చిన దరఖాస్తులను పరిష్కరించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. సిసిఎల్‌ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ అందుబాటులో ఉన్న రికార్డులను పరిశీలించి, క్షేత్రస్థాయిలో విచారణ చేసిన తరువాత సంబంధిత ధరణి దరఖాస్తులను ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేసి డిస్పోజ్ చేయాలని అన్నారు. ఆధార్ బయోమెట్రిక్ వేలి ముద్ర స్వీకరణకు సంబంధించి ఎల్ 0 పరాకరాల వినియోగ గడువు ముగుస్తున్న నేపథ్యంలో జిల్లాలకు ఎల్ 1బయోమెట్రిక్ పరికరాలు పంపడం జరిగిందని, వీటిని సరిగ్గా రిప్లేస్ చేయాలని అన్నారు. విడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ బి.విజయేందిర బోయి మాట్లాడుతూ జిల్లాలో ధరణి దరఖాస్తుల పరిష్కారానికి స్పెషల్ డ్రైవ్ చేపట్టి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. తహసిల్దార్‌లతో ధరణి దరఖాస్తుల పరిష్కారంపై ప్రతిరోజు మానిటర్ చేస్తున్నట్లు తెలిపారు.

తహసిల్దార్‌లతో సమీక్ష... తహసిల్దార్‌లు, ఆర్డీఓలతో మండలాల వారిగా ధరణి దరఖాస్తుల పెండింగ్‌పై సమీక్షించారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న4194 దరఖాస్తులను వారం రోజుల్లో పరిష్కరించాలని ఆదేశించారు.జడ్చర్ల,భూత్పూర్, బాలానగర్, నవాబ్‌కుంట మండలంలో ఎక్కువ సంఖ్యలో పెండింగ్‌లో ఉన్న వాటిని మాడ్యుల్ ప్రకారం సమీక్షిస్తూ పరిష్కారం చేయాలని ఆదేశించారు. డేటా కరెక్షన్ సంబంధించి క్షేత్ర పరిశీలన, రికార్డు పరిశీలన చేసి త్వరగా పరిష్కారం చేయాలని సూచించారు. అదేవిధంగా జడ్చర్ల, దేవరకద్ర నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల కోసం స్థలం గుర్తించాలని సూచించారు.సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ఎస్. మోహన్‌రావు, ఆర్డీఓనవీన్, తహసిల్దార్‌లు పాల్గొన్నారు.

కంది సాగులో ఆశించిన ప్రగతి సాధించాలి

● రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి.చిన్నారెడ్డి ● కంది ఎగుమతి చేసే స్థాయికి ఎదగాలి : ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్‌రెడ్డి

ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డిని సన్మానిస్తున్న వ్యవసాయ శాస్త్రవేత్తలు

బిజినేపల్లి,జూన్ 29 ప్రభాతవార్త: ఉమ్మడి పాలమూరు జిల్లాలో కందిపంట సాగు విస్తీర్ణం పెంచే దిశగా వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు అడుగులు వేయాలని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి. చిన్నారెడ్డి సూచించారు. ప్రొ॥ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, నేషనల్ కో ఆపరేటివ్ కన్స్యూమర్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ సంయుక్తంగా కందిపంట సాగువిస్తీర్ణం పెంచుకుందాం అనే అంశంపై రైతులు, శాస్త్రవేత్తల చర్చాగోష్టి కార్యక్రమాన్ని పాలెం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో శనివారం నిర్వహించారు. ముగింపు సమావేశానికి హాజరై డా. జి. చిన్నారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో కంది పంట సాగు విస్తీర్ణాన్ని పెంచుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని చెప్పారు. అపరాల సాగుతో భూమి భౌతికస్థితి మెరుగుపడుతుందని వివరించారు. రైతు కుటుంబాల ఆదాయం పెంచేందుకు సాగునీటి లభ్యత, భూగర్భ జలాలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం చాలా శాస్త్రీయంగా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతుందన్నారు.ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలోనే విస్తారంగా వ్యవసాయ భూమి కలిగిన ఈ ప్రాంతంలో కందిపప్పును దిగుమతి చేసుకునే స్థాయినుండి ఎగుమతి చేసే స్థాయికి ఎదగాలని కోరారు. రైతన్న వాణిజ్యపంటల వైపు దృష్టి సారించడం వల్ల రోజు రోజుకు అపరాల పంట సాగు తగ్గిపోవడం వల్ల పప్పు దినుసుల ఉత్పత్తి తగ్గిపోయి దిగుమతి చేసుకునే స్థాయికి రావడం జరిగిందన్నారు.దిగుమతి చేసుకున్న ఆహార గింజల వల్ల అనారోగ్యం పాలు కావాల్సి వస్తుందని విచారం వ్యక్తం చేశారు. శాస్త్రవేత్తలు అధికారులు చిత్తశుద్ధితో పనిచేసే ఆశించిన ప్రగతిని సాధించగలమని చెప్పారు. వ్యవసాయానికి సంబంధించి అనేక అంశాలలో మరింత మెరుగైన మార్పును సాధించేందుకు రైతులు శాస్త్రవేత్తలు వారధిగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సహ పరిశోధన సంచాలకులు డా.ఎం.మల్లారెడ్డి మాట్లాడుతూ రైతన్నలు పంట మార్పిడి నూతన సాగు విధానం ద్వారా అధిక ఉత్పత్తితో పాటు అధిక ఆదాయం పొందవచ్చన్నారు. కంది పంట సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు విత్తనశుద్ధి ఎరువుల యాజమాన్యం చీడపీడల యాజమాన్యం యంత్రీకరణ పద్ధతులపై రైతులకు తెలియజెప్పారు. ఎన్‌సిసి బ్రాంచ్ మేనేజర్ రవిచంద్ర మాట్లాడుతూ దేశంలో కందిసాగుపెంచడం కోసంఒక రైతుకు ఒక ఎకరాకు సరిపడే విత్తనాన్ని అందిస్తూ తమ సంస్థ కృషి చేస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయం చాలా చలనశీలంగా ఉండే వ్యాపకం అని మారుతున్న పరిస్థితులు అవసరాలకు అనుగుణంగా వ్యవసాయానికి దిశా నిర్దేశం చేసుకోవడానికి ఈ సదస్సు ఎంతో ఉపయోగపడుతుంద న్నారు. ఈ సదస్సులో శాస్త్రవేత్తలు డా. వాణిశ్రీ కృషి విజ్ఞాన కేంద్రం కో ఆర్డినేటర్ డా.టి. ప్రభాకర్‌రెడ్డి, ఏరువాక కేంద్రం కో ఆర్డినేటర్ భరత్ భూషణ్‌రావు,ఏడిఏ పూర్ణచంద్రరావు, వ్యవసాయ శాస్త్రవేత్తలు అధికారులు పాల్గొన్నారు.

వనపర్తి జిల్లా అభివృద్ధికి కృషి

● రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి

వనపర్తి ప్రతినిధి జూన్ 29 ప్రభాతవార్త: జిల్లా ఏర్పడ్డకా మొదటి జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గం వనపర్తి జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిందని సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఈ సందర్భంగా చిన్నారెడ్డి సభను ఉద్దేశించి మాట్లాడుతూ పరిపాలన సౌలభ్యం, సత్వర అభివృద్ధి కొరకు చిన్న జిల్లాలు ఏర్పాటు చేసుకోవడం జరిగిందని అందులో భాగంగానే వనపర్తి జిల్లాగా 2016 ఏర్పడిందన్నారు. 2019 లో కొత్తగా ఏర్పడిన జిల్లా పరిషత్ అందులో ఎన్నికైనా స్థానిక సంస్థల ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు వనపర్తి జిల్లా అభివృద్ధికి ఎంతగానో కృషి చేసారని కొనియాడారు. ఇంకా మిగిలిపోయిన అభివృద్ధి పనులకు తమ వంతు సహకారం అందించి రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన జిల్లాగా అభివృద్ధి పరుస్తామని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వము విద్య, వైద్యం వ్యవసాయానికి మొదటి ప్రాధాన్యత ఇస్తుందని తెలియజేశారు. విద్యను అభివృద్ధి పరచడంలో భాగంగా అన్ని పాఠశాలలో విద్యార్థులకు ఉదయాన్నే అల్పాహారం, మధ్యాహ్నం భోజనంసాయంత్రం స్నాక్ ఇచ్చే విధంగా త్వరలో కార్యాచరణ చేపట్టడం జరుగుతుందన్నారు. డీఎస్పీ ద్వారా ఉపాధ్యాయులు ఖాళీలను భర్తీ చేసేందుకు కార్యా చరణ ప్రారంభమైందని, రెండో దశలో మరిన్ని పోస్టులు భర్తీ చేసి విద్యా శాఖను బలోపేతం చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరికి ఉపాధికల్పించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రబుత్వం టాటా కన్సల్టెన్సీతో ఒప్పందం చేసుకుని నైపుణ్య శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు చేస్తుందన్నారు. నైపుణ్యం ఉన్న విద్యార్థులు ఏ ప్రాంతం లోనైనా ఉపాధి పొందేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. వనపర్తి జిల్లాలో సైతం ఒక నైపుణ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా వైద్యశాఖ పై ప్రత్యేక దృష్టి సారించి అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో డాక్టర్లు, సిబ్బందిని నియమించి ప్రజలకు మెరుగైన వైద్యం అందే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసేందుకు రిజర్వాయర్ కింద ఉన్న ప్రతి నిర్ధారిత ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు కృషి చేస్తుందన్నారు. వనపర్తి జిల్లాలోని ఇప్పుడు ఉన్న సాగునీటి పథకాలకు అప్పటి వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం ఒకేసారి ఏడువేల కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసి ప్రాజెక్టుల ఏర్పాటుకు కృషి చేసిందన్నారు.ఆగష్టు 15 లోగా రైతుల రుణమాఫీ చేసి తీరుతుందని తెలియజేవారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్,జడ్పిసిఈఓ యాదయ్య, కార్యవర్గ సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, జిల్లా అధికారులు, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

● జిల్లా అడిషనల్ ఎస్పీ శ్రీరామదాసు తేజవత్

వనపర్తి ప్రతినిధి జూన్ 29 ప్రభాతవార్త: వనపర్తి జిల్లా పోలీస్ ప్రధాన కార్యలయంలో జిల్లా అడిషనల్ ఎస్పి శ్రీరామదాసు తేజవత్ ఆధ్వర్యంలో జులై 1 నుండి 31 వరకు నిర్వహించే ఆపరేషన్ ముస్కాన్ ఆపరేషన్ ముస్కాన్ -ఎక్స్ లో జిల్లా పోలీస్ బృందం, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్ డిపార్ట్‌మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ జిల్లా అడిషనల్ ఎస్పీ శ్రీ రామదాసు తేజవాత్ జిల్లా పోలీస్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అడిషనల్ ఎస్పీ శ్రీ రామదాసు తేజవాత్ మాట్లాడుతూ బాలల ఉజ్వల భవిష్యత్తు నిర్మాణంలో సమాజంలోని ప్రతిఒక్కరూ భాగస్వామ్యం కావాలని, అన్ని ప్రభుత్వ విభాగాలతో పాటు స్వచ్ఛంధ సంస్థలు సమన్వయంతో కలిసి మెలిసి పనిచేసి వెట్టిచాకిరి నుండిచిన్నారులను రక్షించివారి బాల్యాన్ని కాపాడుకుందామని అన్నారు. 18 సంవత్సరాల లోపు తప్పిపోయిన, వివిధ రకాల బాలకార్మికులు, వారు పశువుల కాపరులుగా, కిరాణం షాప్‌లలో, మెకానిక్‌షాపులలో,హోటళ్లలో పనిచేస్తూ, వదిలివేయబడిన పిల్లలు రోడ్డుపై భిక్షాటన చేస్తున్న పిల్లలు బాలకార్మికులుగా పనిచేస్తున్న పిల్లలు ఉన్నట్లయితే అలాంటి వారిని గుర్తించి వారి తల్లిదండ్రులకు కౌన్సిలంగ్ ఇచ్చి అప్పగించడం,లేదా స్టేట్ హోమ్‌కు పంపించడం జరుగుతుందని, చిన్న పిల్లలతో ఎవరైనా క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ప్రత్యేకంగా జిల్లాలోని ఆపరేషన్ ముస్కాన్ బృందాన్ని నియమించడం జరిగిందని తెలిపారు. బాల కార్మికులుగా పట్టుకున్న పిల్లలను స్టేట్ హోమ్ కు పంపించే ముందుజిల్లా మెడికల్ అధికారులతో వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు. వివిధ డిపార్ట్‌మెంట్ అధికారులు అందరూ కలిసి సమిష్టిగా ఆపరేషన్ ముస్కాన్ నిర్వహించి బాలకార్మికులు తేకుండా కట్టుదిట్టంగా విధులు నిర్వహించాలని సూచించారు. జిల్లాలో బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించాలని అడిషనల్ ఎస్పీ తెలిపారు. బాలకార్మికులను చూసినప్పుడు, 1098 లేదా డయల్ 100, 112 కు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేపర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి (డిసిపిఓ) రాంబాబు, లేబర్ ఆఫీసర్ రఫీ ,చిన్నమ్మ ,తామస్ ఎన్‌జిఓ, ఎస్సై అంజద్, హెడ్ కానిస్టేబుల్ సుగుణ, కానిస్టేబుల్స్ శ్రీనివాసులు, నరసింహ, స్వాములు తదితరులు పాల్గొన్నారు.

అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు పూర్తి చేయాలి

మహబూబ్‌నగర్ బ్యూరో,జూన్ 29 ప్రభాతవార్త: అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా పాఠశాలల్లో చేపట్టిన మౌలిక వసతుల కల్పన పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. శనివారం వెబెక్స్ ద్వారా ఎంపిడిఓలు, మండల స్పెషల్ అధికారులు, తహసిల్దార్‌లు, ఎంపిఓలు, ఇంజనీరింగ్ అధికారులతో అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా పాఠశాలల్లో చేపట్టిన పనులు మండలాల వారిగా సమీక్షించారు.ఈసందర్భంగా ఆమెమాట్లాడుతూ మండలాల వారిగా నిర్దేశించిన సమయంలోగా మిగిలిన పెండింగ్ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. పనుల నాణ్యతలో రాజీ పడవద్దని ఆమె స్పష్టం చేశారు.పనులునాణ్యత పరిశీలించి సంతృప్తికరంగా ఉంటేనే నిధులు చెల్లించాలని అన్నారు. పనులు పూర్తి చేసి తర్వాత ఇంజనీరింగ్ శాఖల అధికారులు ఎంబి రికార్డు చేసి తదనుగుణంగా చెల్లింపులుచేయాలని ఆదేశించారు.మహబూబ్‌నగర్ అర్బన్‌లో పెండింగ్‌లో ఉన్న పనులు మున్సిపల్ కమిషనర్, పంచాయతీరాజ్ ఈఈ సమన్వయంచేసుకుని పనులుత్వరగాపూర్తి చేయాలని ఆదేశించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ పాల్గొన్నారు.

రేపు రైతు బంధు అమలుపై చర్చ

భూత్పూర్,జూన్29,ప్రభాతవార్త: రైతు బంధు అమలుపై రైతులు, ప్రజాప్రతినిధులతో జూలై ఒకటవ తేదిన ఉదయం పదిన్నర గంటలకు భూత్పూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు సింగిల్ విండో చైర్మన్ కదిరే అశోక్‌రెడ్డి,సీఈఓ రత్నయ్యలు శనివారం ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.మూణ్నాల్గెకరాల సన్నకారు రైతులకు రైతు బంధును వర్తింపజేయాలా..?ఐదారెకరాల రైతులకు రైతు బంధును వర్తింప జేయాలా..? వద్దా..? అన్న అంశంపై రైతులు,ప్రజాప్రతినిధుల అభిప్రాయాలు సేకరిస్తున్నట్లు వారు తెలిపారు.మండల పరిషత్ అధ్యక్షుడు కదిరే శేఖర్‌రెడ్డి,మండల వ్యవసాయాధికారి బివెంకటేశ్వర్లు ఆధ్వర్యంలోనిర్వహించే ఈ చర్చా వేదికలో రైతులు, ప్రజాప్రతినిధులు పాల్గొని రైతు బంధుపై తమ అమూల్యమైన అభిప్రాయాల్ని వ్యక్తం చేయాలని వారు కోరారు.

ఉద్యోగికి పదవి విరమణ సర్వ సాధారణం కానీ చేసిన సేవలు గుర్తుండి పోతాయి

గద్వాల ప్రతినిధి ,జూన్ 29 ప్రభాతవార్త: పదవి విరమణ ప్రతి ఉద్యోగికి సర్వ సాధారణమని కానీ సర్వీసులో చేసిన సేవలు శాశ్వతంగా గుర్తుండి పోతాయని జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రావు అన్నారు.పదవి విరమణ పొందుతున్న ఆదిశేష్యయ్య హెడ్ కానిస్టేబుల్‌కి ఘనంగా వీడ్కోలు పలికిన జిల్లా టి,శ్రీనివాస రావు ప్రతి ఉద్యోగి ఉద్యోగ జీవితంలో పదవీ విరమణ అనేది సహజం అని ఉద్యోగినా వారు చేసిన సేవలన డిపార్ట్మెంట్ ఎల్లప్పడూ గుర్తించుకుంటుంది అని ఎస్పీ టి.శ